


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 29 జూలై 2025 పేజీలు 12


# ప్రజావాణికి 159 అర్జీలు

- జిహెచ్ఎంసి ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి
- అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని, అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారు సమస్య పరిష్కారం కోసం తిరిగి అదే సమస్య విన్నవించకుండా హెచ్ఓడి లు కృషి చేయాలన్నారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 66 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ట్యాక్స్, శానిటేషన్ విభాగాలకు 8 చొప్పున, ఇంజనీరింగ్ విభాగానికి 5, యు.బి.డి విభాగం 3, వెటర్నరి, కూకట్ పల్లి జోన్, విజిలెన్స్, ఎల్.డబ్ల్యూ.ఎస్, అడ్మిన్, ఎస్టేట్, ఫైనాన్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 3 ఫిర్యాదు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 93 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్, సికింద్రాబాద్ జోన్ లలో 33 చొప్పున, శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్, చార్మినార్ జోన్ లలో 4 చొప్పున, ఖైరతాబాద్ జోన్ లో ఒక ఫిర్యాదు అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ, వేణు గోపాల్, మంగతాయారు, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ రామ్ నాయక్, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, డిప్యూటీ సి లు సంపద, పనస రెడ్డి, ఎస్ ఎన్ డి పి పి వి రావు, హౌసింగ్ ఈ ఈ పి వి రవీందర్, ఎలక్ట్రిసిటీ ఈ ఈ మమత, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పంకజ, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, అసిస్టెంట్ అడ్వర్టైజ్మెంట్ అధికారి దుర్గాన భాను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీపీ పైప్‌లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి, మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ ,శాంతి నగర్ కాలనీల మధ్యలో ఉన్న ఎస్టీపీ లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికి సూపర్ సక్కర్ యంత్రంతో చేపడుతున్న పునరుద్ధరణ పనులను సోమవారం ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, "కాలనీలో మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తున్నామని , ఔట్‌లెట్ సరిగా లేకపోవడంతో సమస్య తలెత్తిందని అన్నారు. వాటిని మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని అన్నారు. అవసరమైన చోట మ్యాన్‌హోల్స్ మరమ్మతులు చేసి, ప్రతి మ్యాన్‌హోల్ లో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి సూపర్ సక్కర్ యంత్రాన్ని వినియోగిస్తున్నాం," అని అన్నారు.అయితే సమస్య మళ్లీ పునరావృతం కాకుండా ముందస్తుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, మౌలిక వసతుల కల్పనకు ప్రతి కాలనీ లో పెద్దపీట వేస్తామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా వెంటనే పార్శీకరిస్తానమని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. కాలనీ వాసులకు ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి ఎస్టీపీ విభాగం జీఎం వాస సత్యనారాయణ, డిజిఎం భార్గవి, మేనేజర్ శిరీష, నాయకులు సందీప్ రెడ్డి, సాదిక్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

# రూ 1కోటి 15 లక్షలతో మారుతీనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ ఎస్ ఎల్ వి బేకరి నుండి భరత్ నగర్ జంక్షన్ వరకు రూ. ఒక కోటి పదిహేను లక్షల (రూ. 1.15 కోట్లు) అంచనా వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్ అభివృద్ధి పనులకు సోమవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలనీల వాసులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారుతీనగర్ మెయిన్ రోడ్డు గుండా ఆర్టీసీ బస్సు వెళ్లాల న్నా, ఇతర వాహనాలపై వెళ్లాలన్నా అధ్వా న్నంగా మారిన రోడ్ల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేదన్నారు. తాను పలు మార్లు జిహెచ్ఎంసి ఉన్నతాధికా రులను కలిసి ఈ రోడ్డును వేయాలని వినతి పత్రం సమర్పించానని తెలిపారు. అవసర మైన నిధులను మంజూరు చేయించి, రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టానని ఆయన చెప్పారు. నాణ్యత ప్రమాణాలకనుగుణంగా రోడ్ల నిర్మాణం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి

మిగతా 2లో

## సామాజిక-ధార్మిక సేవా కార్యక్రమాల్లో ఠాకూర్ జగత్‌సింగ్ అందించిన సహకారం ఎప్పటికి మర్చిపోలేనిది






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకుడు,మల్లయోధుడు,శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం చైర్మన్ దివంగత నేత ఠాకూర్ జగత్‌సింగ్ పేద,మధ్యతరగతి వర్గాల అభ్యున్నతికి,ధార్మిక సేవా కార్యక్రమాలు ఆయనది అందెవేసిన చెయ్యి ఆయన తాను సంపాదించిన సంపాదనను మానవతాధృక్పథంతో స్పందించి, ఎంతో మందికి అభయహస్తం అందించి, కష్టాల్లోనున్న వారి జీవితాల్లో వెలుగును నింపిన గొప్ప సంఘ సేవకుడు మనమధ్య లేకపోవడం ఎంతో బాధకు గురిచేసిందని,ఆయన లేని లోటు మనందరిని ఎంతో దుఃఖానికి గురిచేసిందటూ ఆదివారం రాత్రి కార్వాన్ ఆర్యసమాజ్‌లోని సుభాష్‌చంద్రబోస్ కమ్యూనిటీహాల్‌లో శ్రీ విశ్వాంజనేయ భక్త సమాజం,కార్వాన్ యువజన సంఘం, కార్వాన్ భజన మండలిల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఠాకూర్ జగత్‌సింగ్ సంతాప సభలో శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం అనుబంధ సంస్థల ప్రతినిధులు, బస్తీ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఠాకూర్ జగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డు ముఖ్య సలహాదారులు దేవర రాజేశ్వర్, బి.జె.పి. యువ నేతలు యోగిరాజ్ సింగ్, దేవర వంశీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు జె. రవీందర్,పరమేశ్వర్,ట్రస్ట్ బోర్డు ప్రధాన కార్యదర్శి జి. అశోక్‌గౌడ్, ట్రస్ట్ బోర్డు సభ్యులు సీమల జ్ఞానేశ్వర్ పహిల్వాన్, సీమల అశోక్ పహిల్వాన్,ఎం. లక్ష్మణ్,కార్వాన్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గౌర ఆంజనేయులు,ఉపాధ్యక్షులు నరసింహాచారి,కోశాధికారి నర్స నవీన్,ఆర్గనైజింగ్ సెక్రెటరి జి.నర్సింగ్‌రావులు పాల్గొని ఠాకూర్ జగత్‌సింగ్ అందించిన సేవల గురించి గుర్తు చేశారు. ఈ సందర్భంగాఠాకూర్ జగత్‌సింగ్ కుమారుడు ఠాకూర్ హీరాసింగ్ మాట్లాడుతూ మా నాన్నగారు సమాజాభివృద్ధికి అందించిన సేవల గురించి సభలో స్థానిక పెద్దలు పేర్కొనడం తమకు ఎంతో ఆనందానికి గురిచేసిందని, మాకు తెలియని ఏన్నో విషయాలను సభలో తెలుసుకునే భాగ్యం లభించిందని ఆయన చెప్పారు. మా నాన్న ఏవిధంగా సామాజీక,ధార్మిక సేవలు అందించడంలో ఏవిధంగా ముందుంటారో, తమవంతు బాధ్యతకూడ తన తండ్రి ఆశయ సాధనకు తాముకూడ కట్టుబడి ఉండి తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సి.పి.ఐ.సీనియర్ నాయకుడు,పద్మశాలి సంఘం నేత వాసం కుమార్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఠాకూర్ జగత్‌సింగ్ తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లను ఏదుర్కొన్నాడని,ఆర్థిక సహాయంకొసం ఆయనవద్దకు వచ్చిన వారికి తనవంతు సహకారం అందించేవారని,కష్టాల్లోనున్న వారు ఆయన వద్దకు వెళ్ళితే తప్పకుండా వారిని మానవత్వంతో స్పందించి, సహాయ సహకారాలు అందించేవాడని ఆయన గుర్తు చేశారు. మల్లయోధుడుగా ఎంతో పేరు ప్రఖ్యాతులు గడించి, కార్వాన్ ప్రాంతానికి ఎంతో గుర్తింపు తీసుకువచ్చారని,ఆయనకూడ రెజ్లింగ్ ఆటగాళ్ళను ఎంతో ప్రొత్సహించేవారన్నారు. పలు ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణాలకు,కమ్యూనిటీహాళ్ళకు,పేదింటి ఆడపిల్లల పెళ్ళిలకు,ఆరోగ్యం సరిగ్గా లేక ఆసుపత్రికి వెళ్ళలేని వారికికూడ ఎంతో ఆర్థిక సహాయం అందించి,వారి ఆదరణను చూరగొన్న గొప్ప వ్యక్తి అని ఆయన శ్లాఘించారు. స్నేహ బంధానికి,దాన గుణానికి,మంచితనానికి మారుపేరుగా నిలిచి,ఆపదలోనున్న వారికి ఆపద్భంధువుగా నిలిచి వారి కష్టాలను తీర్చిన ఘనతకూడ ఠాకూర్ జగత్‌సింగ్‌కే దక్కిందని, భార్య,భర్తలమధ్య కలహాలు నెలకుంటే వారి సంసారాలను చక్కదిద్దేవారని,కరోనా సమయంలో నిరుపేదలకు ఆర్థిక సహాయ సహకారాలతోపాటు నిత్యావసర వస్తువులనుకూడ అందజేశారని, ఆయన లేనిలోటు ఎంతో దుఃఖానికి గురిచేసిందని,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని,కార్వాన్‌లో ఓ మంచి వ్యక్తిని స్థానికులు కోల్పోయారని,ఆయన ఆత్మకు శాంతి చేకూర్చేందుకు మనమందరం భగవంతుడిని ప్రార్థించి, ఆయన కుటుంబ సభ్యులందరికి అండగా నిలిచి, తగిన ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ప్రారంభంలో ఠాకూర్ జగత్‌సింగ్ చిత్రపటానికి ఆయన కుమారుడు ఠాకూర్ హీరాసింగ్,శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం,అనుబంధ సంస్థల ప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు,బస్తీ సంఘాల నేతలు తదితరులుకల్సి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## అంగర ంగ వైభవంగా శ్రీ ఎల్లమ్మ తల్లి పలహారపు బండి ఊరేగింపు

**అమ్మకు ప్రత్యేక పూజలు చేసిన చైర్మన్ వన పల్లి శ్రీనివాస్‌రెడ్డి, పలువురు ప్రముఖులు, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్**





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న శ్రీ ఎల్లమ్మ దేవి బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటి చైర్మన్, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. యువకుల నృత్యాలు, శివసత్తుల పూనకాల మధ్య ఘనంగా జరిగిన ఈ పలహారపు బండి ఊరేగింపు కార్యక్రమంలో నిర్వాహకుల కోరిక మేరకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో భాగమైన బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని, కాలనీల వాసులు ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అమ్మ దయతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు మైలా రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి డి. సూర్యనారాయణ, సభ్యులు కృష్ణారెడ్డి, నారాయణ, ప్రధాన అర్చకులు లింగంమూర్తి తదితరులు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ప్రిన్సిపల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హనుమంతుతో ప్రత్యేకంగా చర్చించిన టి.ఎన్.జి.ఓ. కేంద్ర సంఘం నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ.సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీల నేతృత్వంలో, సోమవారం రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి రాజీవ్‌గాంధీ హనుమంతుతో ప్రత్యేకంగా సమావేశం అయి, ప్రభుత్వ ఉద్యోగులు ఏదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగకులకు కేటాయించిన ఏన్నికల విధులను రద్దు చేయాలని వినతిపత్రంను అందజేశారు. ఈ విధులతో వారి ప్రాథమిక బాధ్యతలకు అంతరాయం కలుగుతుందుఇని, జూనియర్ అసిస్టెంట్ల,సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులను త్వరగా కల్పించాలని, సకాలంలో వృత్తిపరమైన పురోగతి అవశ్యకతను నొక్కి చెప్పారు. సస్పెండ్ అయిన ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రతినిధి బృందం ప్రత్యేకంగా ప్రిన్సిపల్ సెక్రెటరికి వినతిపత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి, యూనియన్ లేవనెత్తిన అన్ని విషయాలపై త్వరితగతిన తగిన చర్యలు తీసుకంటామని తగిన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో



అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట్, కోశాధికారి సత్యనారాయణగౌడ్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కురాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ 1కోటి 15 లక్షలతో మారుతీనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**మొదటి పేజి తరువాయి :** తీసుకు ని వస్తామని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే, భరత్ నగర్ లోని శ్రీ మహంకాళి, నల్ల పోచమ్మ దేవాల యంలో బోనాల ఉత్సవాలు రంగం సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ ఏఈ మధురిమ, తెలంగాణ ఉద్యమకారులు మోనార్ భాగ్యానంద్ రావు తోట నాగేష్, మహ్మద్ ఉస్మాన్, దుంబాల సత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు హబీబు ద్దీన్, అమీనుద్దీన్, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, బుద్ధి నర్సింగరావు, జేఏసీ వెంక న్న, మురుగేష్, మేకల రాముయాదవ్, మహే ష్, నవాబ్, మారుతీప్రసాద్, స్వామి, హరీష్ రెడ్డి,స్థానిక కాలనీవాసులు మోహన్ రావు రవీంద్రబాబు, కిరణ్ కుమార్, వెంకటేశ్వర రావు, అచ్యుత రామయ్య, రమణయ్య, శ్రీనివాస్, విక్రంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, మహేష్, మహిళలు ఉష, అనురాధ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ యూఏఈ మధ్య పెట్టుబడి అనుబంధాలకు బలోపేతం




మాదాపూర్ మెజర్ న్యూస్ : యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) మరియు భారత దేశం మధ్య ఆర్థిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయడానికి హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఇన్వెస్టోపియా గ్లోబల్ డైలాగ్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కి), భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమాలలో భవిష్యత్ రంగాల్లో పెట్టుబడుల అవకాశాలపై విశ్లేషణాత్మక చర్చలు జరిగాయి. ఇన్వెస్టోపియా ఈవెంట్లకు 500కి పైగా వ్యాపార, పారిశ్రామిక రంగాల ప్రముఖులు, పెట్టుబడిదారులు, అధికారులు హాజరై, ఫిన్‌టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పర్యాటకం, రక్షణ, ఆరోగ్యరంగం, ఆహార భద్రత, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో పెరుగుతున్న పెట్టుబడి అవకాశాలపై దృష్టి సారించారు. అలాగే టి-హబ్, హబ్ 71 వంటి స్టార్టప్ ప్లాట్‌ఫారమ్‌ల సహకారంతో యువ పారిశ్రామికవేత్తలకు వెంచర్ క్యాపిటల్ అవకాశాలను వివరిస్తూ చర్చలు సాగాయి. ఈ సందర్భంగా హిజ్ ఎక్సలెన్సీ అబ్దుల్లా బిన్ తూక్ అల్ మర్రీ మాట్లాడుతూ, "2021లో సీఈపీఏ ఒప్పందం అనంతరం భారత్‌తో పెట్టుబడుల సంబంధాలు నూతన దిశలోకి ప్రవేశించాయి. ఇన్వెస్టోపియా ఈవెంట్లు రెండు దేశాల మధ్య పెట్టుబడుల భవిష్యత్తుకు వేదికలుగా నిలుస్తున్నాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమాలలో యూఏఈ నుండి హైప్రొఫైల్ ప్రతినిధులుగా హిజ్ ఎక్సలెన్సీ మొహమ్మద్ అల్ హవీ, హమద్ అల్ మరార్, వలీద్ హారెబ్, అదీబ్ అహ్మద్, డాక్టర్ మొహమ్మద్ అల్ జాబీ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి డి. శ్రీధర్ బాబు హాజరై, ఇటీవల ప్రారంభమైన యూఏఈ-తెలంగాణ భాగస్వామ్యం పురోగతిపై స్పష్టతనిచ్చారు. ఇవెంట్లలో గ్లోబల్ పెట్టుబడి మద్దతు, ప్రాదేశిక ఆర్థిక సంధులపై చర్చలు జరగడంతో పాటు, పర్యావరణ అనుకూల అభివృద్ధి, సస్టైనబుల్ ఫైనాన్స్ రంగాల్లో ఉమ్మడి అవకాశాలపై దృష్టిసారించారు. డాక్టర్ జీన్ ఫారెస్ (ఇన్వెస్టోపియా సీఈవో) మాట్లాడుతూ, "ఈ వేదిక ద్వారా ప్రాంతీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయంగా పెట్టుబడి మార్గదర్శకతను కల్పించాలన్నదే మాకు ఉన్న లక్ష్యం" అన్నారు.ఈవెంట్ విజయవంతంగా ముగియడం ద్వారా భారత్-యూఏఈ ఆర్థిక సంబంధాలు మరింత బలపడే సూచనలు కనిపిస్తున్నాయి.

## ఫౌండేషన్ ప్రారంభం



నిమ్మల రాములు ఫౌండేషన్ ప్రారంభం అయింది.నిమ్మల సంధ్య నరేందర్ గౌడ్ ఈ ఫౌండేషన్ ప్రారంభించారు.ఉపాధ్యక్షులుగా బాలరాజ్ గౌడ్ పని చేస్తున్నారు.ఫౌండేషన్ కార్యవర్గాన్ని ప్రకటించారు.సమాజ సేవా కార్య క్రమాలను వేగవతం చేస్తామన్నారు- **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నాణ్యమైన వైద్య సేవలందించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని, వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో ప్రజలకు వైద్యాన్ని అందించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం 132 జీడిమెట్ల డివిజన్ పైప్ లైన్ రోడ్ కోణార్క్ హాస్పిటల్ సమీపంలో డాక్టర్ జే.వికాస్ రెడ్డి, డాక్టర్ శివానిల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ స్టార్ చిల్డ్రన్ క్లినిక్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన హాస్పిటల్ ఏర్పాటు ఎంతో అవసరమని అన్నారు. ఈ ప్రాంతంలో పిల్లలకు ప్రత్యేక ఆసుపత్రి ఏర్పాటుచేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, పులి మహేష్, బాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో కార్పొరేటర్ కంది శైలజ, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. శ్రీకాంత్, మెడికల్ హెల్త్ ఆఫీసర్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో బస్తీ దవాఖాన పనితీరు సమీక్ష, రోగుల హాజరు వివరాలు, రోజువారీ సేవల అమలు, ఆశావర్కర్ల పనితీరు, బాలింత సేవల గురించి ఇంటింటి సందర్శనలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఆశావర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు ఈ కార్యక్రమంలో తెలిపారు. డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. కే. శ్రీకాంత్, కుట్టి వెల్లోడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, మహ్మద్ గూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్, ఆశావర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : పర్యావరణ నాశనం వల్ల అడవులు 33% నుంచి 21%కి తగ్గాయని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆచార్య జి. కిషోర్ కుమార్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ సందర్భంగా సోమవారం కొండాపూర్ శారదా హైస్కూల్ లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందా నరేంద్రబాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య %+%. కిషోర్ కుమార్ , హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (సెంటర్ ఫర్ ఎర్త్, స్పేస్ సైన్స్ అండ్ ఓసియన్) విచ్చేసి మాట్లాడుతూ పర్యావరణ నాశనం వల్ల అడవులు 33% నుంచి 21%కి తగ్గాయన్నారు.గాలి కాలుష్యంతో ప్రతి సంవత్సరం 70 లక్షల మరణాలు, కలుషిత నీటి వలన 2 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని %ఔనూ%, నీతి ఆయోగ్ గణాంకాలను ఉదహరించారు.తేనెటీగలు, ఊర పిచ్చుకలు వంటి జీవులు అంతరించిపోతున్నాయని హెచ్చరించారు.%=== (=వ౦బఃవ, =వబంవ, =వఃఎఃశ్రీవ%) విధానాలు ఆచరించాలని పిలుపునిచ్చారు.ఇటువంటి చర్యల ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరులను అందించగలుగుతామని అన్నారు. అనంతరం విద్యార్థులంతా ప్రకృతి పరిరక్షణ పట్ల తాము కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాలం శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి సమస్యలను పరిష్కరించాలి

### ప్రజావాణిలో జోనల్ కమీషనర్ హేమంత్ భోరడే జగదీశ్వర్ గౌడ్ వినతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరి లింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంవల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాల యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్ భోర?డే తో జగదీశ్వర్ గౌడ్ చర్చించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్,కిరణ్,సంగమేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతుల్లో 2002 స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ వారికి న్యాయం చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యాశాఖ త్వరలో చేపట్టే టీచర్ల పదోన్నతుల్లో 2002 స్కూల్ అసిస్టెంట్ ప్రమోటీస్ కు న్యాయం చేయాలని 2002 స్కూల్అసిస్టెంట్ ప్రమోటీస్ ఫోరం కన్వీనర్ బి.శ్రీనివాస్ రెడ్డి. ప్రధాన కార్యదర్శి పి.రాములు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఫర బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడారు.2002 డిఎస్సి ఉద్యోగుల కంటే 2002 స్కూల్ ఆసిస్టెంట్ ప్రమోటీస్ ను పదోన్నతి కౌన్సెలింగ్ లిస్టులో
ముందుంచాలని కోరారు. 2002 అక్టోబర్ లో 7వేల మంది ఎస్టీలను స్కూల్సిస్టెంట్లగా ప్రమోషన్ ఇస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందన్నారు. ఈ క్రమంలో డిఎస్ సి 2002 ఉద్యోగుల నియామక ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వీరికి అక్టోబర్ మొదటివారంలో కౌన్సెలింగ్ నిర్వహించారన్నారు. అక్టోబర్ 20 నుంచి 24 మధ్య తమ పదోన్నతులు కౌన్సెలింగ్ సంబంధించిన ఉత్తర్వులొచ్చాయని పేర్కొన్నారు. అక్టోబర్ 31 నుంచినవంబర్ 1 వరకు పాఠశాలలో చేరాలని ఆదేశాలొచ్చాయన్నారు. ఉమ్మడి ఎపిలో 17వేల మంది, తెలంగాణ లోని 6వేల మంది స్కూల్అసిస్టెంట్లుగా పదోన్నతి పొందిన తాము నవంబర్ 1న విదుల్లో చేరడం జరిగింది. అయితే, 2002 డిఎస్సి ఉద్యోగులను తమకంటే 15 రోజుల ముందు గెజిటెడ్ హెడ్మాస్టర్ (జిహెచ్ఎం) లిస్టులో ఉంచారని, దీంతో తమకు తీవ్ర ఆ న్యాయం జరుగిందన్నారు. తమకంటే 2002 డిఎస్సి వారిని సీనియార్టీ లిస్టులో ముందు పెట్టడం వల్ల గెజిటెడ్ హెచ్ఎంలుగా పదోన్నతి లభించడం లేదని వాపోయారు. కావున ప్రస్తుతం జరగనున్నటీచర్ల పదోన్నతుల కౌన్సెలింగ్ లిస్టులో డి.ఎస్సి2002 వారి కంటే తమ కు నోషనల్ సీనియార్టీ ఇస్తూ ముందుంచాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో ఫోరం కో కన్వీనర్ పిశ్రీనివాస్, పినారప్ప రెడ్డి, నరేంద్రరెడ్డి, పి.తిరుపతయ్య, పి.రాంమోహన్ రెడ్డి, ఎన్.నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మేరథాన్ ఆగస్టు 23, 24న ఘనంగా జరగనుంది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎన్ఎండీసీ హైదరాబాదు మేరథాన్ 2025, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ ఆధ్వర్యంలో, ఈ నెల 23, 24 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఇది భారతదేశంలో రెండవ అతిపెద్ద మేరథాన్ కాగా, వరల్డ్ అథ్లెటిక్స్ లేబుల్ రేస్ గానూ గుర్తింపు పొందింది.ఈ ఏడాది మేరథాన్‌కు రికార్డు స్థాయిలో 28,000 మందికి పైగా పాల్గొనగా, 29 ఎన్‌జీవోలు భాగస్వాములయ్యాయి. ఇప్పటివరకు రూ.1.29 కోట్ల దాన ధనాన్ని సమీకరించగా, లక్ష్యంగా రూ.3 కోట్లను చేరుకోవాలని నిర్వాహకులు తెలిపారు.హ్యాత్ ప్లేస్, బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఒలింపియన్, రెండు సార్లు ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్ నిఖత్ జరీన్, ఎన్ఎండీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజీవ్ సాహీ, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్ ప్రాంతీయ అధికారి శ్రీనివాస్ గుట్టి, రేస్ డైరెక్టర్ రాజేశ్ వెచ్చా కలిసి అధికారిక టి-షర్ట్, మెడల్‌ను ఆవిష్కరించారు.**వేదికలు:** ఆగస్టు 23: 5కే ఫన్ రన్ %-% ఉదయం 7 గంటలకు, హిట్‌ఎక్స్ గ్రౌండ్స్ఆగస్టు 24: ఫుల్ మేరథాన్ %- 4:30ూవీ%బీ హాఫ్ మేరథాన్ %- 5:30ూవీ% ఏ పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్10కే రన్ %- 7:00ూవీ% ఏ హిట్‌ఎక్స్, ముగింపు గచ్చిబౌలి స్టేడియం వద్ద
ఈసారి టాటా కాపర్ హైడ్రేషన్ పార్ట్‌నర్‌గా, అపోలో హాస్పిటల్స్ మెడికల్ పార్ట్‌నర్‌గా, ఆసిక్స్ స్పోర్ట్స్ గూడ్స్ భాగస్వామిగా మద్దతు ప్రకటించాయి."మేరథాన్ కేవలం పరుగు కాదు%ౌ% సమాజానికి చేయూత ఇవ్వడమే ప్రధాన ఉద్దేశం" అని రేస్ డైరెక్టర్ రాజేశ్ వెచ్చా అన్నారు. నిఖత్ జరీన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ప్రజలను ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు దారి తీస్తుందన్నారు.హైదరాబాద్ రన్నర్స్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ కాలియప్పన్ మాట్లాడుతూ, ప్రజలు ముందుగా ప్రాక్టీస్ చేసుకునేలా రిజిస్ట్రేషన్లు ముందే ముగించామని తెలిపారు.

# చేయూత పెన్షన్‌దారుల మహా గర్జనను విజయవంతం చేయాలి : వాసుదేవరావు మాదిగ



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆగస్టు 13న జరగబోయే చేయూత పెన్షన్దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా ఇన్చార్జి సూరి పాక వాసుదేవరావు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం లూయిస్ బ్రెయిలీ భవన్ లో డిజేబుల్ అసోసియేషన్ వారితో ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్నటువంటి వృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, హెచ్ఐవి బాధితులు, బోదకాలతో ఇబ్బంది పడుతున్న పెన్షన్ దారులకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టినట్టు రూ.4000 వేలు అలాగే రూ.6000 పెన్షన్ లను ప్రభుత్వం ఏర్పాటైన కాడి నుంచి ఆగస్టు మొదటి వారంలోనే చెల్లించాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ఎంఎస్పీ పార్టీ ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జి అంజయ్య, జి యాదయ్య, యు అంజయ్య, వీధి రామయ్య, బిజెపి నాయకులు మహేష్, జి పెంటయ్య, సంగీ మహేష్ మాదిగ, కల్మూరి కురుమయ్య, మట్ట నరసింహులు, జి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి టిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పై కువిమర్శలు చేస్తున్నారని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమ దుర్గ భవన్ నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ తమ పాలనలోని తప్పులను తన చేతగానితనాన్ని ప్రస్తుత ప్రభుత్వంపై వేయాలని చూస్తున్నారన్నారు ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కు%శీ%గుబాటుకు పగుళ్లకు కాంగ్రెస్ నాయకులే కారణం అంటూ కేటీఆర్ చేసిన విమర్శలను రమేష్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వాన్ని నువ్వు నడుపుతూ కూడా మేడిగడ్డ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోకుండా రెండేళ్ల తర్వాత ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై నెపం వేయాలని చూడడం నీ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. మేడిగడ్డ విషయంలో కేటీఆర్ మతి ఉండే మాట్లాడుతున్నారా అంటూ రమేష్ ప్రశ్నించారు. అదేవిధంగా కేటీఆర్ ఇటీవల భాజపా నాయకుడు సీఎం రమేష్ వద్ద ఓ సామాజిక వర్గం పై బూతులు మాట్లాడుతూ విమర్శించడాన్ని తీవ్రంగా ఖండించారు. రాజకీయ అవసరాల కోసం వాడుకున్నన్నాళ్లు వాడుకొని ఇప్పుడు ఆ సామాజిక వర్గాన్ని విమర్శించడాన్ని ఆయన తప్పు పట్టారు. బీసీల అభివృద్ధికి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటు ఆమోదం కోసం పంపించిందన్నారు. అయితే ఈ విషయంలో ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ ఆదరణ పెరుగుతుందోనని భావించిన భాజపా నాయకులు బీసీ రిజర్వేషన్లు పై కూడా విమర్శలకు దిగటం వారి అజ్ఞానానికి నిదర్శనంగానిలుస్తుంది అన్నారు. కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ సైతం తన అజ్ఞానాన్ని బయట పెట్టుకున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ముస్లిమ్స్ కు లబ్ధి చేకూరుతుందని చెప్పడాన్ని తిరస్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియాను బ్లాక్ మార్కెటింగ్ చేయాలని చూస్తుందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాటలను బండి రమేష్ ఖండించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనీయదని అదే జరిగితే దోషులపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ యూరియాను అందుబాటులో ఉంచుతుందని రమేష్ పేర్కొన్నారు.

# ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రముఖుల నివాళులు

సోమాజి గూడ/మే జర్ న్యూస్: భారత మాజీ కేంద్ర మంత్రి, ప్రఖ్యాత పార్లమెంటేరియన్ ఎస్. జైపాల్ రెడ్డి 6వ వర్ధంతి సందర్భంగా సోమవారం పలువురు ప్రముకులు ఆయన సమాది వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. హర్యానా గవర్నర్ బంగారు దత్తాత్రేయ , తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, సిటీ ఇంచార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ , నగరాభివృద్ధి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో పాటు ఇతర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నివాళులు అర్పించారు.వైదిక రీతిలో జరిగిన ఈ కార్యక్రమంలో నేతలు జైపాల్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలులు సమర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి నిస్వార్థంగా ప్రజాసేవ చేసిన మంత్రిగా, మంచి విలువలు కలిగిన రాజకీయ నాయకుడిగా ప్రజల మదిలో నిలిచిపోయారని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఖైరతాబాద్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారికేల నరేశ్ ఇతర స్థానిక నేతలు కూడా పాల్గొని నివాళులు




అర్పించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు కూడా పెద్ద ఎత్తున హాజరై నివాళులర్పించారు. జైపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని, ప్రజల పట్ల ఆయన ఉన్న నిబద్ధతను పునః స్మరించుకున్నారు .

## హయత్ నగర్ డివిజన్‌లో బోనాల వేడుకలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లో ఆదివారం ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగాయి. డివిజన్ పరిధిలోని సత్యా నగర్ కాలనీ, శుభోదయ కాలనీతో పాటు హయత్ నగర్ మండల్ ఆఫీస్ పరిధిలో ఉన్న అమ్మవారి ఆలయాల్లో భక్తులు సందడి చేశారు. మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. శుభోదయ కాలనీ, సత్యానగర్ కాలనీల్లో జరిగిన వేడుకల్లో ఆయా కాలనీల అధ్యక్షులు కాడిగల్ల శ్రీనివాస్, నర్సింహ, సెక్రటరీలు శక్తి, ఈసం శంకర్, సుమన్‌రెడ్డి, నర్సింహ, సత్తయ్య, శమ్మయ్య, బమ్మర్ది శ్రీను, కుమార్, పగిళ్ల శేఖర్, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారిగా అలెక్స్

**అలెగ్జాండర్‌ను సత్కరించిన స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ నేతలు**



బాణాజారాహిల్స్, మేజర్ న్యూస్ : తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారిగా టీవీ అలెగ్జాండర్(అలెక్స్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలెగ్జాండర్ తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ అండ్ స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్‌లో ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ మేరకు సోమవారం ఫెడరేష్ కార్యాలయంలో ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ ఆయనకు నియామక పత్రం అందజేశారు. అనంతరం ఇందిరానగర్‌లోని స్టంట్ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టంట్ డైరెక్టర్స్, స్టంట్ ఆర్టిస్టులో అలెగ్జాండర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అలెగ్జాండర్ మాట్లాడుతూ సినీ కార్మికుల సమస్యలపై సినీ పెద్దలతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టంట్ యూనియన్ అధ్యక్షుడు పి.ఎన్. బాజి, ట్రెజరర్ రమేష్ రాజా, సలహాదారు నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు జెల్లా మధుసూదన్, జి. మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు ఎం.అశోక్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మనసురాబాద్ డివిజన్‌లో ఘనంగా బోనాల పండుగ





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీలో స్థానికులు బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు. కాలనీ అధ్యక్షుడు నర్సింహయాదవ్, కేకే ఎల్ గౌడ్, కోటయ్య, రవి, సంతోష్ చారి, సత్తయ్య, వెంకట్రావ్, వెంకన్న, ఎల్లస్వామి, భక్తులు పాల్గొన్నారు.

## మణిపూర్, ఛత్తీష్ ఘడ్‌ల్లో అల్లర్లు జరిగే ప్రమాదం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలో మైనారిటీలకు రక్షణ లేదని, రాబోయే రోజుల్లో మణిపూర్, ఛత్తీస్గఢ్ల రాష్ట్రాల్లో అల్లర్లు జరిగే అవకాశం ఉందని బిషప్ నాదులు బడెం స్వామి అన్నారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో భారతీయ దళిత్ మైనార్టీ విమోచన సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు గొల్లపల్లి దయానందరావు ఇతర నేతలకు కలిసి మాట్లాడారు. వచ్చేనెల ఆగస్టు 17, 18 తేదీల్లో నిర్వహించే చలో ఢిల్లీకి తరలిరావాలని అన్నారు. జంతర్ మంతర్ లో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. రాజ్యాంగంలో క్రైస్తవులు ఇతర మైనారిటీలకు రక్షణ కల్పించాలని ఉన్న, అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసనలతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి ఆశీర్వాదం మాట్లాడుతూ.. దేశంలో శతాబ్దాలుగా క్రైస్తవులు మిషనరీలను స్థాపించి సమాజ స్థాపనకు దోహద పడిన విషయాన్ని గుర్తించాలని కోరారు. మైనారిటీలను ప్రేమించాలని , అందరం కలిసి దేశాభివృద్ధిలో భాగస్వాములు అవుదామని అన్నారు. ఈ సమావేశంలో సంయుక్త కార్యదర్శి నంది కంటి సాయికుమార్, బీసీ నేత వీజీఆర్ నారగోని, నాగుల శ్రీనివాస్ యాదవ్, కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పురుషోత్తం చౌదరి, జగదీష్ యాదవ్, రమేష్, శ్యామగట్ల చెన్నయ్య, అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు

## మల్కాజిగిరి డీసీ జకియా సుల్తానాను కలిసిన కార్పొరేటర్ సునీతయాదవ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జకియా సుల్తానా ను సోమవారం మౌలాలి డివిజన్ కార్పొరేట ర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీసీని, కార్పొరేటర్ శాలువాతో సన్మానించి, స్వాగతాభినందనలు తెలిపారు. మౌలాలి డివిజన్ సమగ్రాభివృద్ధికి సహకరించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, జనరల్ సెక్రెటరీ వెంకటేష్ నేత తదితరులు పాల్గొన్నారు

# పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసా నిలుసుస్తూదని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన జి.నర్సయ్య, జరిపేటి బ్రమేశ్వర్, వీర్ల సువర్ణ, జాలిం పవన్, యండి బషీరుద్దీన్, నక్క సురేష్ బాబు, కరల కాంత, నగల నాగమణి, జయలక్ష్మి, సంపంగి బాలమణి, టేకులపల్లి అశోక్ గౌడ్ లకు గతంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని సోమవారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద 5 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా లు కార్పొరేట్ గతంలో వైద్యం అందిచడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సరోగసీ, సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

- సరోగసీ పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి,
- వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలి
- ఏఐవైఎఫ్ బృందం వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ కు వినతి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సరోగసీ, సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని,అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది, సరోగసీ పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలని కోరుతూ, కోఠి లోని రాష్ట్ర ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్ప కు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా సరోగసీ,సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్)కేంద్రాలు ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ లో సరోగసీ పేరుతో అనధికారికంగా పిల్లలు లేని దంపతులకు సరోగసీ ద్వారా సంతానోత్పత్తి చేస్తామని చెప్పి 30-50 లక్షలు వసూళ్లు చేసి దంపతులను మోసం చేయడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో వీర్య కణాల సేకరణ కేంద్రాల్లో ఈ అక్రమ దందాలు జరుగుతున్నా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అండ పిండ అరాచకానికి హైదరాబాద్ లోని కొన్ని ప్రైవేట్ సంతానోత్పత్తి కేంద్రాలు దందాలకు తెరలేపడం సరికాదన్నారు. అక్రమ సరోగసీ, స్పెర్మ్,చిన్నారుల ట్రాఫికింగ్ రాకెట్ పై పోలీసులు ఉక్కుపాదం మోపి,దుర్మార్గులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు




డాక్టర్ నమ్రత అరెస్టు అనంతరం బాగోతాలు ఒక్కొక్కటి గా బయట పడటం చూస్తే... సృష్టి ఆసుపత్రి వెనుక పలు పెద్ద ఆసుపత్రులు కూడా ఈ నీచ దందాకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2023లోనే సృష్టి ఫర్టిలిటీ సెంటర్కు లైసెన్సు ముగిసినప్పటికీ, వైద్య శాఖ అధికారులు తెరవెనుక వెన్నుదన్నుగా అక్రమ కార్యకలాపాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. సరోగసీ పై చట్టబద్దత ప్రకారం ప్రక్రియ చేయకుండా, డబ్బులే పరమావధిగా తప్పులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గుర్తింపు ఉన్న సంతానోత్పత్తి కేంద్రాల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ, శివకుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, కళ్యాణ్, రాజేందర్, మధుకర్, విష్ణు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి కల్పన, ఆర్థిక స్వాలంబనే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే గాంధీ




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఇందిరమ్మ మహిళా శక్తి" పథకం క్రింద, తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళలకు ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సోమవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 9 మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణ కు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయి అని ,ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి మహిళా పక్షపాతి అని ,గొప్ప మనసున్న నేత అని, మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలు ప్రవేశపెట్టింది ఒక తెలంగాణ ప్రభుత్వమే అని, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ప్రతి ఇంట్లో ఆడబిడ్డ పెండ్లికి భరోసా కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, నజియా బేగం నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, శివ ముదిరాజు, నరేష్ మరియు కార్యకర్తలు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన జన ఆరోగ్య సమితి సమావేశంలో కార్పొరేటర్ సామల హేమ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. శ్రీకాంత్, మెడికల్ హెల్త్ ఆఫీసర్లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో బస్తీ దవాఖాన పనితీరు సమీక్ష, రోగుల హాజరు వివరాలు, రోజువారీ సేవల అమలు, బాలింత సేవల గురించి ఇంటింటి సందర్శనలు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించినట్లు కార్పొరేటర్ సామల హేమ తెలిపారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు తమ పని అనుభవాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారాలపై సూచనలు తెలియజేశారు. సమస్యలపై తగిన చర్యలు తీసుకోవడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. కే. శ్రీకాంత్, కుట్టి వెల్లోడి ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, మహ్మద్ గూడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్, ఆశావర్కర్లు, ఏ.ఎన్.ఎం.లు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులకు ముందు బదిలీలు చేపట్టండి

## తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యాశాఖ చేపట్టే పదోన్నతులకు ముందు, గెజిటెడ్ హెడ్మాస్టర్ ల బదిలీలు చేపట్టి ఆ తర్వాత ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ రాజా గంగారెడ్డి మాట్లాడారు. 2005 సంవత్సరం నుంచి ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు లేకపోవడంతో వారు గెజిటెడ్ హెడ్మాస్టర్ గ్రేడ్ 2 స్థాయిలోనే పదవీ విరమణ పొందుతున్నట్టు తెలిపారు. 2018 రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులలో గెస్ట్ ప్రధానోపాధ్యాయులకు అర్హత గల అన్ని పోస్టులలో పదోన్నతి అవకాశాలు కల్పించాలని తెలిపినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉపవిద్యాధికారి, జిల్లా విద్యాధికారి , డైట్లలో ఖాళీగా ఉన్న సీనియర్ లెక్చరర్ తదితర పోస్టులను సీనియారిటీ ప్రకారం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో భర్తీ చేయాలని కోరారు. రెండు జోన్లలో కలిపి ప్రభుత్వం 750 ఖాళీ పోస్టులను గుర్తించినట్లు తెలిపారు. కనుక ఒక సంవత్సరం దాటిన వారికి బదిలీలలో అవకాశం కల్పిస్తూ గెజిటెడ్ హెచ్ఎం లకు పదోన్నతి కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, ట్రెజరర్ తుకారాం, నేతలు బాలాజీ నాయక్, లక్ష్మణ్ నాయక్ ,చత్రు నాయక్, వెంకన్న, ప్రసూన, శైలజ ,సంధ్యారాణి, వెంకటేశ్వరరావు, లింగారెడ్డి ,ఇందు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# లివర్ అతిపెద్ద పవర్ హౌస్ - రీ జనరేటివ్ ఆర్గాన్ - డాక్టర్ కావ్య




సోమాజిగూడ/మేజర్ న్యూస్: మన శరీరంలో అతిపెద్ద మరియు అతి ముఖ్యమైన ఆర్గాన్ లివర్ ( కాలేయం)ను కాపాడుకోవాలి మరియు లివర్ సంబంధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలంటూ గ్లెనిగల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో లివర్ జబ్బుల పై అవగాహన రెండు కిలోమీటర్ల వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్, లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య దెందుకూరిల ఆధ్వర్యంలో జెండా ఊపి వాక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సైఫాబాద్ ఏసిపి సంజయ్ కుమార్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న లివర్ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన కల్పించేందుకు హాస్పిటల్ ఆధ్వర్యంలో వాక్ నిర్వహించడం మంచి కార్యక్రమం అన్నారు. అనంతరం ట్రాన్స్ ప్లాంట్ హెపటాలజిస్ట్ అండ్ లివర్ స్పెషలిస్ట్ డాక్టర్ కావ్య దెందుకూరి మాట్లాడుతూ హెపటైటిస్ ఏ ఈ వైరస్ లు కలుషిత నీరు ఆహారం వల్ల వస్తాయని, వీటి వల్ల శాశ్వత లివర్ డ్యామేజీ ఉండదన్నారు. చాలా తక్కువ మందిలో లివర్ ఫెయిల్యూర్ కు దారితీస్తుంది అన్నారు. హెపటైటిస్ బి - సి వైరస్ ల వల్ల శాశ్వత లివర్ డ్యామేజీ, లివర్ క్యాన్సర్లకు దారితీస్తుందని, మన దేశంలో 40 మిలియన్ల మంది హెపటైటిస్ బి తో బాధపడుతున్నారని అయితే ఈ వైరస్ బారిన పడినట్లు వారికే తెలియని పరిస్థితి ఉందన్నారు. 12 మిలియన్ల మంది హెపటైటిస్ తో బాధపడుతున్నారు. సైలెంట్ గా లివర్ ను దెబ్బతీస్తున్న వైరస్ ల పట్ల ప్రజల్లో అవగాహన పెంచడంతోపాటు హెపటైటిస్ ఫ్రీ ఇండియా గా మార్చాలని లక్ష్యంతోనే అవగాహన వాక్కు నిర్వహించినట్లు తెలిపారు. హెపటైటిస్ బి సి వైరస్ లు బాడీ ఫ్లూయిడ్స్ ట్రాన్స్మిట్, సెక్సువల్ ట్రాన్స్ మీట్, రీ యూస్ సిరంజిల వాడకం, కొన్ని సందర్భాలలో తల్లి నుంచి బిడ్డకు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు అందుబాటులో ఉన్న మెడికేషన్స్ వ్యాక్సిన్స్ తీసుకోవడం వల్ల లివర్ సంబంధ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చని డాక్టర్ కావ్య తెలిపారు. ఈ అవగాహన వాక్ లో గ్లెనిగల్స్ హాస్పిటల్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్లో డాక్టర్ తరుణ్ గట్టు, డాక్టర్ డి మణికంఠేశ్వర రావు, లివర్ ట్రాన్స్ ప్లాంట్ అనస్తటిస్ట్ డాక్టర్ ఎం గణేష్ చౌహాన్, మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సమీర్ కుమార్ లతోపాటు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
29 జూలై 2025

# తన సొంత నిధులతో వాటర్ ట్యాంకులు నిర్మించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

- నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
- ఎమ్మెల్యే 'మర్రి'కి కృతజ్ఞతలు తెలిపిన హిల్ టాప్ కాలనీ వాసులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గంలోని వివిధ కాలనీలు మురికి వాడల్లో నెలకొన్న నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటు న్నట్లు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే తన సొంతంగా మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో హిల్ టాప్ కాలనీలో పవర్ బోరు నీటి స్టోరేజీ కోసం నిర్మించిన 5 వాటర్ ట్యాం క్ లను సోమవారం ఆయన, గౌతంనగర్ డివి జన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాద వ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం నీటి ని విడుదల చేసిన ఎమ్మెల్యే రాజ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ...గౌతంనగర్ డివిజన్ లో అతి పెద్ద జనాభా సాంద్రత కలిగిన మురికి వాడ హిల్ టాప్ కాలనీ అని తెలిపారు. స్థానికు లు తన దృష్టికి తీసుకుని వచ్చిన వారి సమ స్యలన్నీ పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. దశాబ్ద కాలంగా నెలకొన్న నీటి సమస్యను తన దృష్టి కి తీసుకుని రావడంతో, వెంటనే స్పందించి తన సొంత డబ్బులు వెచ్చించి 5 వాటర్ ట్యాంక్ లను నిర్మించి దీర్ఘకాలిక సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో ప్రజలు అందరూ ఎనలేని సంతోషం వ్యక్తం చేస్తు న్నారని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించి తన సొంత డబ్బులతో 5 వాటర్



ట్యాంక్ లు నిర్మించి నీటి సరఫరా చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, హిల్ టాప్ కాలనీ వాసులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్, ప్రేమ్ కుమార్, అశోక్ యాదవ్ తదితరులు

# ఎనిమిదోసారి "టాప్ ప్రదర్శకుడు"గా విక్రమ్ సోలార్‌కి కివా గుర్తింపు



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : భారతదేశంలోని ప్రముఖ సౌర విద్యుత్ పరికరాల తయారీ సంస్థ విక్రమ్ సోలార్ లిమిటెడ్ కు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. విశ్వవ్యాప్తంగా పేరుగాంచిన పరిశీలన సంస్థ కివా సంస్థ నిర్వహించిన మాడ్యూల్ నమ్మకత స్కోరు ప్రకటనలో విక్రమ్ సోలార్‌కు "టాప్ ప్రదర్శకుడు 2025"గా గుర్తింపు లభించింది. ఇది సంస్థకు మొత్తం ఎనిమిదోసారి లభించిన గౌరవం కాగా, వరుసగా ఏడవ సంవత్సరంగా ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపును పొందడం విశేషంగా నిలిచింది. ఈ ఏడాది సంస్థ అభివృద్ధి చేసిన నూతన తరం మాడ్యూల్‌లు ఎన్-రకం జి12ఆర్ మాడ్యూల్, హైపర్‌సోల్ ఎం10 సిరీస్ మరియు జి12ఆర్ శ్రేణులు అత్యంత కఠినమైన పరీక్షలు ఎదుర్కొని విశ్వసనీయతను నిలబెట్టుకున్నాయి. తీవ్ర ఉష్ణోగ్రత మార్పులు, విద్యుత్ ఒత్తిడి, ప్రకాశ ఉద్గారం, వడగళ్ల ప్రభావం వంటి పరీక్షలన్నింటిలోనూ ఇవి నిలకడగా పనితీరు చూపినట్లు ప్రకటించబడింది. విక్రమ్ సోలార్ వ్యవస్థాపకుడు, కార్యనిర్వాహక అధికారి జ్ఞానేష్ చౌదరి మాట్లాడుతూ "కివా సంస్థ మాడ్యూల్ నమ్మకత స్కోరులో మేము ఏడవసారి వరుసగా టాప్ ప్రదర్శకులుగా నిలవడం గర్వకారణం. ఇది మా నాణ్యతపై ఉన్న నిబద్ధతకు, మాకు నమ్మకంగా నిలిచిన భాగస్వాములకు ఇచ్చే భరోసాకు నిదర్శనం," అన్నారు. ఈ సందర్భంగా కివా సంస్థ ప్రాతినిధ్యం వహించిన ట్రిస్టాన్ ఎరియోన్ మాట్లాడుతూ "విక్రమ్ సోలార్ మళ్ళీ టాప్ ప్రదర్శకుడిగా నిలవడం ఆనందంగా ఉంది. మాడ్యూల్ తయారీలో ఉన్న నైపుణ్యానికి, వారి బలమైన నిబద్ధతకు ఇది దృవీకరణ" అని పేర్కొన్నారు. ఇటీవలే విక్రమ్ సోలార్ సంస్థకు 'ఎకోవాడిస్ ప్లాటినం' గుర్తింపు లభించింది. ఇది సంస్థ స్థిరత, సామాజిక బాధ్యత మరియు పర్యావరణ పరిరక్షణ నిష్టకు సాక్ష్యంగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది సంస్థలలో టాప్ శాతం సంస్థలలో ఒకటిగా విక్రమ్ సోలార్ స్థానం పొందింది. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా సంస్థ చెన్నైలో ఘనత కలిగిన నిల్వ సామర్థ్యం కలిగిన నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. తమిళనాడులోని గంగైకొండన్‌లో మరో భారీ తయారీ కేంద్రం ఏర్పాటు కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు. సంస్థ విడుదల చేసిన తాజా మాడ్యూల్ జి12ఆర్ 132హెచ్‌సీ అత్యధిక సామర్థ్యం కలిగి ఉండి ప్రపంచ ప్రామాణికాలకు సరిపడే విధంగా రూపొందించబడింది. ఇప్పటికే ఈ మాడ్యూల్‌లు భారత్‌తోపాటు, అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియాలో వినియోగంలోకి వచ్చాయి. ఇలా దేశీయంగా మాత్రమే కాదు, అంతర్జాతీయంగా కూడా విక్రమ్ సోలార్ సంస్థ నిలకడగా అభివృద్ధి చెందుతూ, భారతీయ సాంకేతికతకు గొప్ప పేరు తెచ్చుకుంటోందని పరిశ్రమ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ప్రాథమిక అంశాలపై పట్టు విజయానికి తొలి మెట్టు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన సెయింట్ వ్యవస్థాపకుడు డాక్టర్ బీవీఆర్ మోహన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రాథమిక అంశాలపై మంచి అవగాహన ఏర్పరచుకుని, వాటిపై పట్టు సాధించడం విజయానికి తొలి మెట్టుగా సెయింట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ డాక్టర్ బీ.వి.ఆర్. మోహన్ రెడ్డి అభివర్ణించారు. 'ఇంజనీరింగ్ ఒక మెరుగైన భవిష్యత్తు:ఆవిష్కరణ ,బాధ్యత, ఉద్దేశం' అనే అంశంపై సోమవారం హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. విద్యార్థుల ప్రేరణ కార్యక్రమం-2025లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ,విజయానికి ఆరు సూత్రాలున్నా యని, అవి ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడం, ఆసక్తిగా ఉండడం, అర్థవంతమైన స్నేహాలను నిర్మించుకోవడం, నిర్భయంగా ప్రయోగాలు చేయడం, మెంటార్ల నుంచి మార్గదర్శనం పొందడం, ప్రపంచ పరిణామాల గురించి తెలుసుకోవడంగా ఆయన వివరించారు. రాబోయే 40 సంవత్సరాలలో భారతదేశం, లేదా ప్రపంచం ఎలా ఉంటుందో ఊహించమని కోరుతూ ,సాంకేతిక మార్పు యొక్క అపూర్వమైన వేగాన్ని డాక్టర్ రెడ్డి ప్రముఖంగా ప్రస్తావించారు. సాంకేతికత వేగవంతం అవుతోందని,తనను తాను విస్తరించు కుంటూ సర్వవ్యాప్తి చెందుతోందని,ఇది భవిష్యత్తు ను రూపొందించుకోవడానికి విద్యార్థులకు అపారమైన అవకాశాలను సృష్టిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా నాలుగు కీలక సాంకేతిక స్తంభాలను నొక్కి చెప్పారు. కంప్యూటింగ్, నిల్వ %-% వేగంగా, చిన్నదిగా, చౌకగా మారడానికి అవి నిరంతరం వృద్ధి చెందుతున్నాయని అన్నారు. కమ్యూనికేషన్ %-% 5జీ వంటి పురోగతులతో తక్షణ కనెక్టివిటీని అనుమతిస్తోందని చెప్పారు. సెన్సార్లు %-% దేవుడు మనుషులకిచ్చిన ఐదు ఇంద్రియాలైన చూడటం, అనుభూతి చెందడం, రుచి చూడటం, వాసన చూడటం, వినడం వంటి మానవ సామర్థ్యాలను ప్రతిబింబించడానికి, అధిగమించడానికి యంత్రాలను శక్తివంతం చేయడం జరుగుతోందన్నారు. ఇక అల్గోరిథంలు, కృత్రిమ మేధస్సు (ఏఐ) వాస్తవ-సమయ డేటాను కార్యాచరణ మేధస్సుగా మారుస్తోందని డాక్టర్ రెడ్డి వివరించారు. భవిష్యత్తును రూపొందించడం లో ఇంజనీరింగ్ ప్రధానమైనది. విద్యార్థులు ఎదుర్కొనే సవాళ్లు గతంలోని వాటికి భిన్నంగా ఉంటాయి. రేపటి ప్రపంచానికి సంబంధించిన పరిష్కారాలను రూపొందించడం మీ బాధ్యత' అని డాక్టర్ రెడ్డి అన్నారు. ఆవిష్కరణ (ఇన్నోవేషన్)ను ఆయన నిర్వచిస్తూ, 'మరింత సమర్థవంతమైన, చౌకగా, ప్రభావవంతమైన ఉత్పత్తులు, సేవలు లేదా వ్యాపార నమూనాలను సృష్టించడానికి ఇప్పటికే ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడం'గా పేర్కొన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు డాక్టర్ మోహన్ రెడ్డి బదులిస్తూ, తన వ్యవస్థాపక ప్రయాణాన్ని ఆరంభించడానికి 1991లో వచ్చిన ప్రపంచీకరణ, సరళీకరణ వంటివి ఉపకరించాయన్నారు. విశ్వాసం ఉన్నచోటే విజయవంతమైన చర్చలకు వీలుంటుందని చెప్పారు. మన దేశం ఎప్పటికైనా అసలు పరికరాల తయారీదారు (ఓఈఎం)గా అవుతుందా అన్న ప్రశ్నకు, భారతదేశం దానిని సాధించి తీరుతుందని డాక్టర్ రెడ్డి ఎంతో ధీమాగా, ఆత్మవిశ్వాసంతో బదులిచ్చారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ %-% కోర్ ఇంజనీరింగ్-డీన్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి డాక్టర్ మోహన్ రెడ్డిని సత్కరించగా, గీతం తొలి ఏడాది సమన్వయకర్త ప్రొఫెసర్ పి.త్రినాథరావు ఆయనకు సహకరించారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి




కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బులపూర్ సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అధికారులు తెలియజేశారు. కుత్బులపూర్ సార్కిల్ 25 పరిధిలో ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెఎంసి మొత్తం 4 వినతిపత్రంలు తీసుకోవటం జరిగింది. టౌన్ ప్లానింగ్ విభాగం 1, ఇంజనీరింగ్ విభాగం 2, శానిటేషన్ 1, గాజులరామారం సర్కిల్ 26లో మొత్తం 6 దరఖాస్తులు స్వీకరించటం జరిగింది. అలాగే ఇంజనీరింగ్ విభాగము 1, టౌనప్లానింగ్ విభాగము 5దరఖాస్తులు స్వీకరించటం జరిగింది. ప్రజావాణిలో వచ్చిన ధర్కస్థులను పూర్తిగా పరిశీలించి సమస్యల పరిస్కార దిశగా చెర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# కార్మికులకు జీతాలు చెల్లించాలని కమిషనర్‌కు వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సమస్యలపై ఏఐటీయూసీ నిజాంపేట్ అధ్యక్షులు ఆశీ. యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ షాభీర్ అలీని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసు రత్నం, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమా మహేష్ లు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులకు సరైన సమయంలో జీతాలు రావటం లేదని, కొంత నిజాంపేట్ మున్సిపల్ అధికారులకు, బ్యాంకు అధికారులకు సమన్వయ లోపం ఉందన్నారు. వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్మికులు జీతాలు చెలించాలని, నిజాంపేట్ మున్సిపల్ లో పని చేసే పేదలకు, ఇల్లు లేని వారికి డబుల్ బెడురూమ్ లు కేటాయించాలన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్మికులకు సబ్బులు, నూనె డబ్బలు, గ్లోజులు, రెన్ కోట్లు ఇతర సామాన్లుతో కూడిన కిట్ ను అందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.స్వామి, వి.శ్రీనివాస్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుష్పగిరి పాదయాత్ర పూర్తి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠంలో గల ఆంధ్ర-కర్ణాటక విశ్వబ్రాహ్మణ సత్రంలో విశ్వబ్రాహ్మణ చైతన్య యాత్ర - 450 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపు సభ జరిగింది. హైదరాబాద్ నుండి మటం వరకు 450 కిమీ. తెలంగాణ ఏ పీ లో పలు జల్లాల మీదుగా విశ్వనాథుల పుష్పగిరి పాదయాత్ర విజవంతంగా జరిగింది. తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూధనా చారి హాజరై పాదయాత్ర చేసిన సాహసికులను ప్రశసించారు విశ్వకర్మల హక్కులు సాధన స్థానిక సంస్థల్లో విశ్వకర్మలకు సముచిత వాటా రావాలని పుష్పగిరి ప్రభుత్వాలను ఆయన కోరారు. నగరం నుండి పెద్ద సంఖ్యలో విశ్వకర్మలు ఈ కార్యక్రమం లో పాల్గొనడం వి శే షం!

# దశాబ్దకాలం తర్వాత నిజమైన తెలంగాణ పోరాట యోధులకు గుర్తింపు

**సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అసలైన ఉద్యమకారులకు న్యాయం**

**తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారం**

**రవీంద్రభారతిలో కన్నుల పండువగా తెలంగాణ సన్మాన్ పురస్కారాల ప్రదానోత్సవం**



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 28 : దశాబ్ద కాలం తర్వాత నిజమైన తెలంగాణ పోరాట యోధులకు గుర్తింపు లభించడం అభినందనీయమని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.కంటం ఫౌండేషన్, సీల్ వెల్ కార్పొరేషన్ సహకారంతో తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు నారగౌని పురుషోత్తం నేతృత్వంలో రవీంద్రభారతిలో తెలంగాణ సన్మాన్ 2025 పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ సంయుక్తాధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్మారక పురస్కారాన్ని బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ బీసీ కమిషన్ సభ్యురాలు రంగు బాలలక్ష్మికి వీరనారి చిట్యాల ఐలమ్మ స్మారక పురస్కారంతో పాటు సీనియర్ ఫిలిం క్రిటిక్ పొన్నం రవిచంద్రకు పైడి జయరాజ్ స్మారక పురస్కారం, ప్రముఖ గాయకులు దరువు అంజన్నకు ప్రజా యుద్ధ నౌక గద్దర్ స్మారక పురస్కారం, సీనియర్ పాత్రికేయులు కాసుల ప్రతాపరెడ్డికి తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి స్మారక పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లభిస్తోందన్నారు. పది సంవత్సరాలుగా ఉద్దేశపూర్వకంగా అనగదొక్కిన కవులు, కళాకారులకు అసలైన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. దొరల గడీలకు భజన చేసే కళాకారులకు తప్ప అసలైన ఉద్యమకారులకు గుర్తింపు లభించలేదని విమర్శించారు. ప్రొఫెసర్ జయశంకర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ కల్చరల్ ఫౌండేషన్ స్థాపించి నాటి అసలు సిసలైన తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు నిస్తూ ప్రోత్సహించే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరిట అవార్డు ఇవ్వడంతో తన బాధ్యతను పెంచిందని, నేటి నుంచి మరింత జాగ్రత్తతో తన విధులు నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు. తెలంగాణ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ సభకు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో తెలంగాణ భాషాభివృద్ధి సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటిక్యాల పురుషోత్తం, సీనియర్ జర్నలిస్టు మెరుగు చంద్రమోహన్, తెలంగాణ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కాలేరు సురేష్, ప్రాగ్నిక అధినేత కే ప్రవీణ్ కుమార్, మార్గం రాజేష్, రాగిరి సత్యనారాయణ గౌగాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సీనియర్ నాయకురాలు మెరుగు సునీత తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల దయనీయస్థితిపై వివరణ కోరిన మానవ హక్కుల కమిషన్

## హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేసిన ఆప్ నేతలు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పలు గురుకులల్లో ఆత్మహత్యలు , అనుమానస్పద మృతి, ఫుడ్ పాయిజన్ వంటి పలు కారణాల పై ఆప్ పార్టీ నేతలు చేసిన ఫిర్యాదుతో సోమవారం హెచ్ఆర్సీ విచారణ చేపట్టింది. మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నయీమ్ పాషా ఫిర్యాదు మేరకు 48 మంది విద్యార్థులు చనిపోవడం , 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురవడం విషయాలపై అధికారులను వివరణ కోరింది. హైదరాబాదులో ఉన్న మర్రి చెన్నారెడ్డి ఇన్స్టిట్యూట్లో జరిగిన విచారణలో, తెలంగాణ రాష్ట్ర గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని కోర్టు ఎదుట హాజరయ్యారు. జరిగిన మరణాలపై ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి అడుగుతూ నాలుగు వారాలలో పూర్తి రిపోర్టు కమిషన్ వద్ద పొందుపరచాలని కమిషన్ చైర్మన్ వి. సుబ్రమణియం ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషన్ ముందు నయీం పాషా 27 జూలై 2025 రోజున నాగర్ కర్నూల్ జిల్లాలో 111 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురయ్యారని కమిషన్ ముందు పత్రికలో వచ్చిన ప్రకటన కాపీని




సమర్పించి వివరించారు. ఈ ఘటనపై సైతం కమిషన్ స్పందిస్తూ పూర్తి రిపోర్టు సమర్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ నేతలు బుర్ర రాము గౌడ్, ఎంఏ. మజీద్, విజయ్ మల్లంగి, డా. లక్ష్మ నాయుడు, దర్శనం రమేష్, నయీమ్ పాషా, రాజేందర్, రమ్య గౌడ్, అజీమ్ బేగ్, కొడంగల్ శ్రీనివాస్, షాబాజ్, దర్శనం రమేష్, వికాస్ రెడ్డి , శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల వైకుంఠధామానికి స్థలం కేటాయించండి : ఆకుల సతీష్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో 2017 ,2020 కలెక్టర్/ఆర్డిఓ ఉత్తర్వుల ప్రకారం హిందూ వైకుంఠధామానికి 3.20 ఎకరాలు కేటాయించకుండా, 1.20 ఎకరలు కేటాయిస్తామన్న రెవెన్యూ అధికారుల వైఖరికి నిరసనగా సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో మూడు లక్షల హిందూ జనాభా గలిగిన నిజాంపేట్ కార్పొరేషన్ నందు హిందువుల కోసం నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్ మూడు గ్రామాలకు కలిపి వైకుంఠధామానికి 10 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2017లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి కేటాయించడం జరిగిందన్నారు. పది ఎకరాలు నందు కనీసం ఒక ఎకరం స్థలంతో కూడా వైకుంఠధామం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని, మళ్లీ ఇందులో కేటాయించిన 10 ఎకరాల వైకుంఠధామాన్ని ముస్లిం, క్రిస్టియన్, హిందువులకు కేటాయిస్తూ ఆర్డిఓ మల్లయ్య 2020లో ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పటివరకు హిందువులకు వైకుంఠధామం కోసం ఒక ఎకరం కూడా కేటాయించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 సంవత్సరంలో ముస్లిం మతస్తుల (ఈద్గా) కోసం 2 ఎకరాలు కేటాయించడం జరిగిందని, కానీ ఇప్పటివరకు హిందువుల వైకుంఠధామం కోసం ఎలాంటి స్థలం కేటాయించకపోవడం అధికారులకు హిందువులన్న హిందూ ధర్మం పట్ల చిన్నచూపుగా కనిపిస్తుందన్నారు. తక్షణమే మూడు ఎకరాలు కేటాయించే విధంగా కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేయడమే కాకుండా ఏమాత్రం తక్కువ కేటాయించిన ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

వివిఎన్ఆర్ విద్యా సంస్థల్లో ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి..

వివిఎన్ఆర్ విద్యా సంస్థల్లో ఉన్న ప్రభుత్వ భూమి, యుఎల్సి భూమి దాదాపు 11 ఎకరాలు పైచిలుకు ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. వివిఎన్ఆర్ కాలేజ్ స్కూల్ కు సంబంధించిన భూమి రెవెన్యూ రికార్డుల ప్రకారం 38.11 ఎకరాలే ఉండాలి, కానీ వారి పూర్తి విస్తీర్ణం 52 ఎకరాలు ఉండడంపై సర్వే చేయాలన్నారు. అదేవిధంగా సర్వే నెంబర్ 186లో 1.36 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్నారని, దానిని స్వాధీనం చేయాలని 2015 ఎమ్మార్వో ఇచ్చిన నోటీసుల ప్రకారం ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా సర్వే నెంబర్ 186,142,143,144 నందు ప్రభుత్వ భూమి సర్వే చేసి గుర్తించాలని, విద్యా సంస్థపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, చందు, శ్రీనివాస్ గౌడ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



హయత్ నగర్, మేజర్ న్యూస్: బోనాల పండుగ సందర్భంగా నాగోల్, సరూర్ నగర్ లో ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని మాట్లాడుతూ ఆ అమ్మవార్ల ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంకర్ , లోకేష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కల్తీ కల్లు బాధితులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ పరామర్శించారు. ఇటీవల కల్తీ కల్లు తాగి 12 మంది పైగా ప్రాణాలు పోయాయి. 50 మందికి పైగా ప్రాణాపాయ స్థితిలో క్రియాటిన్ లెవెల్స్ పెరిగి కిడ్నీలు దెబ్బతిని నిమ్స్, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసింది. అయితే హైదర్ నగర్ డివిజన్ చెందిన కల్తీ కల్లు బాధితురాలు అంగన్వాడీ స్కూల్లో ఆయాగా పనిచేస్తున్న ప్రమీల కిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. క్రియాటిన్ లెవెల్స్ కంట్రోల్ కావకపోవడంతో చికిత్స నిమిత్తం నిమ్స్ నుంచి గాంధీ హాస్పిటల్ కి తరలించడం జరిగింది. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రమీలని సోమవారం హైదర్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ గాంధీ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ పర్యవేక్షిస్తున్నటువంటి డాక్టర్లతో మాట్లాడి ప్రమీల ఆరోగ్య విషయం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రమీల నెమ్మది నెమ్మదిగా కోలుకుంటున్నారని త్వరలో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంత జరిగిన డివిజన్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాస్ కనీసం బాధితులని పరామర్శించి ఆదుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, రాము, మహమ్మద్ రషీద్, విష్ణు, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఖైరతాబాద్‌లో కారు డ్రైవర్ మిస్టరీ అదృశ్యం

**కుటుంబ సభ్యుల ఫిర్యాదు, పోలీసుల గాలింపు**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఖైరతాబాద్ పరిధిలోని యల్లారెడ్డిగూడలో నివాసముండే కారు డ్రైవర్ మడివాడ ప్రకాష్ (36) అనుమానాస్పద పరిస్థితుల్లో అదృశ్యమయ్యారు. జూలై 25న మధ్యాహ్నం 12 గంటల సమయంలో “టిఫిన్ తీసుకెళ్లి వస్తానంటూ” ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రకాష్ ఆ తరువాత ఇంటికి తిరిగిరాలేదు. అతని మొబైల్ ఫోన్ కూడా ఆ సమయంలో నుంచి స్విచ్ఛాఫ్‌లోనే ఉందనీ కుటుంబ సభ్యులు తెలిపారు.ప్రకాశ్ భార్య ఎం.రేణుక తెలిపిన వివరాల ప్రకారం, వారు ముగ్గురు కుటుంబ సభ్యులు (ప్రకాశ్, రేణుక, ఇద్దరు పిల్లలు) కలిసి యల్లారెడ్డిగూడలో ఉంటున్నారు. సాధారణంగా కార్ డ్రైవర్‌గా పని చేసే ప్రకాష్ గత కొన్ని రోజులుగా ఇంట్లోనే ఉంటున్నాడు. అదృశ్యమైన రోజున మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఇంటికి వస్తానని వెళ్లిన అతను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారని పోలీసులు తెలిపారు.

చుట్టుపక్కల, స్నేహితుల వద్ద, పక్కటి కాలనీల్లో విస్తృతంగా గాలింపు చేసినా ఎటువంటి సమాచారం లేకపోవడంతో వారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు.

ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తించి ఉంటే లేదా అతని గురించి ఏవైనా వివరాలు తెలిసిన వారు నేరుగా తమ కు సమాచారం అందించాలని అధికారులు కోరుతున్నారు.

# రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలి

● సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ సేవా కార్యక్రమాలు హర్షణీయం ● ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు, సామాజిక సేవకులు, దేవిరెడ్డి అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ హితం కోరుతు మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమన్నారు. సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, లింగోజిగూడ అధ్యక్షులు తిలక్‌రావు, దేవిరెడ్డి అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ తలసీమియా బాధితుల కోసం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అమర్‌నాద్‌రెడ్డి, హరిక్రిష్ణ, మునగాల రాఘువేందర్, శేఖర్‌రెడ్డి, సత్యనారాయణ, హుస్సేన్, శరత్, వినయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో జూలై 31 జాబ్ మేళా

## సిటీ కాలేజి అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా.శంకర్ కుమార్

చార్మినార్, మేజర్ న్యూస్ : డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఆధ్వర్యంలో జులై 31న జాబ్ మేళా నిర్వహించబడుతుందని ప్రభుత్వ సిటీ కాలేజి అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా.శంకర్ కుమార్ తెలిపారు. ఈ జాబ్ మేళా రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించబడుతూ 'చదువుకుంటూ సంపాదించండి' అనే ప్రత్యేక అవకాశాన్ని అందిస్తోంది. ఈ కార్యక్రమం డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో జరుగనుంది. రెండవ సంవత్సరం, చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు మరియు ఇప్పటికే డిగ్రీ పూర్తి చేసిన 28 సంవత్సరాలలోపు విద్యార్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు. రిటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అప్రెంటిస్షిప్ ప్రోగ్రామ్ ద్వారా పరిశ్రమలలో శిక్షణతో పాటు నెలకు రూ.7,000 నుండి రూ.24,000 వరకు స్టైపెండ్ పొందే అవకాశం ఉంటుంది. భారతదేశంలోని ప్రముఖ రిటైల్ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొననున్నాయి. విద్యార్థులు యూనివర్సిటీ ఐడీ కార్డు మరియు రెస్యూమ్



తీసుకువచ్చి పాల్గొనాలని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు డా.శంకర్ కుమార్. అంబేద్కర్ యూనివర్సిటీ ప్రతినిధులు కోటేశ్వరరావు, యాదగిరి కౌన్సిలర్లు విద్యార్థులకు జాబ్ మేళా వివరాలు తెలియజేసి సందేహాలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సెంటర్ కౌన్సిలర్లు, ఉద్యోగులు శ్రీధర్, శ్రీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జీవిత బీమా సంస్థ క్రీడా పోటీలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) సికింద్రాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో సౌత్ సెంట్రల్ జోనల్ అథ్లెటిక్స్ మరియు వాలీబాల్ క్రీడా పోటీలు 2025 ఈరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు రైల్వే రిక్రియేషన్ అండ్ స్పోర్ట్స్ క్లబ్ లో జరగగా, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ జెండా ఆవిష్కరించి పోటీలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎల్ఐసీలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం వలన ఉద్యోగుల్లో శారీరక దృఢతతో పాటు మానసిక సంతులనం పెరుగుతుంది. ఇది వారికీ సంస్థకీ బలోపేతం చేస్తుంది. ఈ పోటీల ద్వారా స్ఫూర్తిదాయకమైన క్రీడా స్ఫూర్తి పెరుగుతుంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ జి. మధుసూదన్, మేనేజర్ (పర్సనల్) శాంతి ప్రియ, ఉమాదేవి, ఆర్గనైజింగ్ సెక్రటరీ హెచ్.ఎస్. చంద్రశేఖర్, స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డు సభ్యులు జె. సురేష్, శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు రెండు రోజులపాటు అంటే జూలై 28, 29 తేదీలలో కొనసాగనున్నాయి. వివిధ శాఖల నుంచి వచ్చిన క్రీడాకారులు అథ్లెటిక్స్, వాలీబాల్ విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. విజేతలకు రేపు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వనస్థలిని ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతా

## అభివృద్ధి పనుల శంఖుస్థాపనలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:వనస్థలిపురం ను ఆదర్శ డివిజన్‌గా తీర్చి దిద్దుతానని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ కాలనీలో 40 లక్షల రూపాయల నిధులతో రోడ్ నెంబర్ వన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, ప్లాట్ నెంబర్ 50 నుంచి 96 వరకు సిసి రోడ్డు పనులకు కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న 43 కాలనీల సమస్యలను దశల వారిగా తీర్చిదిద్ది ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే వనస్థలిపురంను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ దేవాలయ కమిటి మెంబర్ కవిత, వనస్థలిపురం నాయకులు సాయికిరణ్‌గౌడ్, మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, జనరల్ సెక్రటరీ ఎండి నిరంజన్, కోశాధికారి ఎండి షరీఫ్, ఉపాధ్యక్షుడు సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత చర్యలు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్‌వి కర్ణన్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): రోడ్డు సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా నగర్ ప్రజలకు ఇబ్బందులను తొలగించుటకు ప్రమాదాలు కట్టడి కోసం క్యాచ్ పిట్స్,పాట్ హెూల్స్ మీడియం మరమ్మత్తులు ముమ్మరంగా నగర వ్యాప్తంగా చేపట్టుతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు మొత్తం 5438 పాట్ హెూల్స్ అటెండ్ గాక అందులో 5157 నిన్నటి వరకు పాట్ హెూల్స్ మరమ్మతులు చేశారు ఈ రోజు281పాట్ హెూల్స్ పూర్తిచేశారు. 256 క్యాచ్ పిట్స్ అటెండ్ అయ్యారు 69 క్యాచ్ పెట్స్ కవర్ రీప్లేస్మెంట్ చేయగా, 3 మీడియం మరమ్మత్తులు చేపట్టారు. కమీషనర్ ఆదేశాల మేరకు పాట్ హెూల్స్, క్యాచ్ పిట్స్ మరమ్మత్తులు చేస్తున్నట్లు మెయింటెనెన్స్ సి ఈ రత్నాకర్ తెలిపారు.

# బ్రాహ్మణుల సంక్షేమానికి ఏకమవ్వాలి

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:బ్రాహ్మణుల సంక్షేమం కోసం బ్రాహ్మణులంతా ఏకమవ్వాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. బ్రాహ్మిణ్ వెల్ఫేర్ ట్రస్ట్, బ్రాహ్మిణ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోట నీలిమను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,ప్రముఖులు మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజం కోసం నీలిమ చేస్తున్న సేవలను అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల ఆమె అంకిత భావాన్ని, పారదర్శక రాజకీయాలు చేస్తున్న విధానాన్ని కొనియాడారు. పేద బ్రాహ్మణులకు అండగా నిలుస్తూ అన్ని వర్గాల వారిని సమానంగా చూడడం ఆమె వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. అనంతరం కోట నీలిమ మాట్లాడుతూ బ్రాహ్మణులుగా సమాజం పట్ల ఎంతో బాధ్యత ఉంటుందన్నారు. కానీ చాలా మంది బ్రాహ్మణులు పేదరికంలో ఉండడం విచాకరమన్నారు. వారందరి ఉన్నతి కోసం వివిధ రంగాల్లో ఉన్న బ్రాహ్మణులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్,అసోసియేషన్ తరపున చేసే కార్యక్రమాలకు తన వంతు సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. తనను సన్మానించిన నిర్వాహకులకు,తనను ఆదరిస్తున్న వారందరికీ ధన్యవాదాలను తెలియజేశారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

## మత మార్పిడుల చట్టాలను మరింత బలోపేతం చేయాలి - భారతి సేవా ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : భారతదేశం, తన విభిన్న సంస్కృతులు, భాషలు, మరియు మతాలతో ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది. మన భారత దేశంలో మత మార్పిడులు ఒక సంక్లిష్టమైన మరియు సున్నితమైన అంశంగా పరిగణించబడతాయి. చారిత్రకంగా, భారతదేశంలో మత మార్పిడులు వివిధ కారణాల వల్ల జరిగాయి. కొన్ని స్వచ్ఛందంగా, కొన్ని బలవంతంగా, మరికొన్ని సామాజిక-ఆర్థిక పరిస్థితుల వల్ల జరిగాయి.మన భారతదేశంలో మత మార్పిడుల చరిత్ర వేల సంవత్సరాల నాటిది. బౌద్ధం, జైనం, సిఖి?జం వంటి స్వదేశీ మతాలు హిందూ మతం నుండి ఉద్భవించాయి, కొంతమంది ఈ మార్పిడులను స్వచ్ఛంద మత మార్పిడులుగా భావిస్తారు. ఇస్లాం మరియు క్రైస్తవం భారతదేశంలోకి ప్రవేశించిన తర్వాత, మత మార్పిడులు మరింత సంక్లిష్టమైన అంశంగా మారాయి. మొఘల్ యుగంలో, రాజకీయ ఒత్తిడి మరియు సామాజిక ఆకర్షణల వల్ల కొందరు ఇస్లాం మతంలోకి మారారు. అదే విధంగా, బ్రిటిష్ పాలనలో, క్రైస్తవ మిషనరీలు విద్య, వైద్యం, మరియు సామాజిక సేవల ద్వారా మత మార్పిడులను ప్రోత్సహించారు. 19వ శతాబ్దంలో, బ్రిటిష్ మిషనరీలు ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు మరియు ఆసుపత్రులను స్థాపించి, అక్కడి స్థానికులను క్రైస్తవ మతంలోకి ఆకర్షించారు. ఈ మార్పిడులు చాలావరకు ఆర్థిక లేమి మరియు సామాజిక వివక్ష నుండి ఉపశమనం కోసం జరిగాయి.మత మార్పిడుల చట్టాలు: భారతదేశంలో మత మార్పిడులను నియంత్రించడానికి వివిధ రాష్ట్రాలలో చట్టాలు అమలులో ఉన్నాయి. ఈ చట్టాలు బలవంతపు మత మార్పిడులను నిషేధించడానికి రూపొందించబడ్డాయి. ఉదాహరణకు, ఒడిశా (1967), మధ్యప్రదేశ్ (1968), ఆంధ్రప్రదేశ్ (1978), గుజరాత్ (2003), మరియు ఉత్తరప్రదేశ్ (2020) వంటి రాష్ట్రాలు "స్వేచ్ఛా మత మార్పిడి నిరోధక చట్టాలు" ను అమలు చేశాయి. ఈ చట్టాలు మత మార్పిడి కోసం బలవంతం, మోసం, లేదా ఆర్థిక ఆకర్షణలను నిషేధిస్తాయి.ఉదాహరణ: 2020లో ఉత్తరప్రదేశ్‌లో అమలైన "ఉత్తరప్రదేశ్ విధాన నిషేధ మత మార్పిడి ఆర్డినెన్స్" ప్రకారం, మత మార్పిడి కోసం వివాహం చేసుకోవడం (తరచూ "లవ్ జిహాద్"గా సూచించబడే) నిషేధించబడింది. ఈ చట్టం కింద, మత మార్పిడి చేయాలనుకునే వ్యక్తి జిల్లా మేజిస్ట్రేట్ నుండి ముందస్తు అనుమతి పొందాలి.

**సామాజిక మరియు ఆర్థిక కారణాలు:** మత మార్పిడులకు సామాజిక మరియు ఆర్థిక కారణాలు కీలక పాత్ర పోషిస్తాయి. కుల వివక్ష, ఆర్థిక లేమి, మరియు విద్యావకాశాల కొరత వంటి అంశాలు మత మార్పిడులకు దారితీస్తాయి. ఉదాహరణకు, దళితులు మరియు ఆదివాసీలు తమ సామాజిక స్థితిని మెరుగుపరచుకోవడానికి బౌద్ధం, క్రైస్తవం, లేదా ఇస్లాం వంటి మతాల్లోకి మారిన సందర్భాలు ఉన్నాయి. 1956లో, డా. బి.ఆర్. అంబేద్కర్ నాగపూర్‌లో లక్షలాది దళితులతో కలిసి బౌద్ధ మతంలోకి మారారు. ఈ మార్పిడి హిందూ సమాజంలోని కుల వివక్ష నుండి విముక్తి కోసం ఒక చారిత్రక ఉద్యమంగా పరిగణించబడుతుంది.అదే సమయంలో, కొన్ని మత సంస్థలు విద్య, వైద్యం, మరియు ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా మత మార్పిడులను ప్రోత్సహిస్తాయి. ఇది సామాజికంగా సున్నితమైన అంశంగా మారింది, ఎందుకంటే ఇటువంటి ప్రోత్సాహకాలు స్వచ్ఛంద మార్పిడులను బలవంతపు మార్పిడులుగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉంది.

**మత మార్పిడుల ప్రభావం:** మత మార్పిడులు సమాజంలో సానుకూల మరియు ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. సానుకూలంగా, వ్యక్తులు తమ సామాజిక లేదా ఆర్థిక స్థితిని మెరుగుపరచుకోవచ్చు. ప్రతికూలంగా, ఇవి సామాజిక ఉద్రిక్తతలకు దారితీస్తాయి, ముఖ్యంగా మత సమూహాల మధ్య విభేదాలను పెంచుతాయి. 2008లో, ఒడిశాలోని కందమాల్ జిల్లాలో క్రైస్తవ మతంలోకి మారిన ఆదివాసీలు మరియు స్థానిక హిందూ సమూహాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఈ ఘర్షణలు మత మార్పిడులపై స్థానిక సమాజంలో ఉన్న ఆందోళనలను హైలైట్ చేశాయి.

మత మార్పిడుల సమస్యను పరిష్కరించడానికి మరియు చట్టాలను బలోపేతం చేయడానికి క్రింది చర్యలు అవసరం: చట్టాలలో స్పష్టత మరియు ఏకరూపత: ప్రస్తుత చట్టాలలో అస్పష్టత ఉంది, ఇది తప్పుడు అర్థం చేసుకోవడానికి దారితీస్తుంది. జాతీయ స్థాయిలో ఏకరూప మత మార్పిడి చట్టం అవసరం, ఇది స్వచ్ఛంద మరియు బలవంతపు మార్పిడుల మధ్య స్పష్టమైన విభజనను నిర్వచిస్తుంది.

**సామాజిక అవగాహన:** మత మార్పిడుల గురించి సమాజంలో అవగాహన పెంచడం ద్వారా, బలవంతపు మార్పిడులను నిరోధించవచ్చు. ఈ అవగాహన కార్యక్రమాలు పాఠశాలలు, కళాశాలలు, మరియు సామాజిక మాధ్యమాల ద్వారా నిర్వహించవచ్చు.

**ఆర్థిక సాధికారత:** ఆర్థిక లేమి కారణంగా మత మార్పిడులు జరగకుండా, ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి కార్యక్రమాలు ఈ సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి.

**చట్ట అమలులో పారదర్శకత:** చట్ట అమలు సమయంలో పక్షపాతం లేకుండా, న్యాయమైన విచారణ జరిగేలా చూడాలి. ఇది సమాజంలో చట్టంపై విశ్వాసాన్ని పెంచుతుంది. **సాంస్కృతిక సమన్వయం:** భారతదేశంలోని వివిధ మతాల సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించే కార్యక్రమాలను ప్రోత్సహించడం ద్వారా, మత ఉద్రిక్తతలను తగ్గించవచ్చు. ఉదాహరణకు, తిరుపతిలో జరిగే బ్రహ్మోత్సవాలు వివిధ మతాల సమన్వయానికి ఒక ఉదాహరణగా నిలుస్తాయి. చివరిగా... మత మార్పిడులు భారతదేశంలో ఒక సంక్లిష్టమైన సామాజిక అంశం, ఇది చారిత్రక, సామాజిక, ఆర్థిక, మరియు రాజకీయ కారణాలతో ముడిపడి ఉంది. ఈ అంశాన్ని సమతుల్య దృక్పథంతో విశ్లేషించడం ద్వారా, సమాజంలో సామరస్యాన్ని కాపాడవచ్చు. చట్టాలను బలోపేతం చేయడం, సామాజిక అవగాహనను పెంచడం, మరియు ఆర్థిక సాధికారత ద్వారా, బలవంతపు మత మార్పిడులను నిరోధించవచ్చు, అదే సమయంలో వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవిస్తూ, భారతదేశం యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడవచ్చు.

## రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో హెపటైటిస్ వ్యాక్సిన్ డ్రైవ్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ ఆధ్వర్యంలో హెపటైటిస్ వ్యాక్సిన్ డ్రైవ్ సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ లో నిర్వహించారు. సుమారు ఐదు వందల మంది హెల్త్ వర్కర్లకు కు వాక్సినేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రొటెరియన్ మా ఇఎన్ టీ ఛైర్ పర్సన్ సునీత కుమార్ మాట్లాడుతూ హెల్త్ వర్కర్లకు హెపటైటిస్ వ్యాక్సిన్ చాలా అవసరం అని తమ వృత్తిలో బాగంగా రిస్క్ కేసుల విషయంలో వాళ్ళు కొంత ఇబ్బందికి గురి అవుతారు కాబట్టి వారికి వాక్సినేషన్ చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ వెంకటి మాట్లాడుతూ, సామాజిక




సేవలో బాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ వారు హెపటైటిస్ వాక్సినేషన్ డ్రైవ్ గాంధీ హాస్పిటల్ లో చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఆరోగ్య సిబ్బందిని దృష్టిలో ఉంచుకుని వారికి వాక్సినేషన్ ఇవ్వడం మంచి పరిణామం అన్నారు.

## డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ లీడ్ ఎంప్లాయిస్ రిలేషన్స్ మల్లాది శ్రీకాంత్‌కు ఏయూ డాక్టరేట్




హైదరాబాద్,మేజర్‌న్యూస్ హైదరాబాద్‌లోని డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్ కార్పొరేట్ కార్యాలయంలో లీడ్ ఎంప్లాయ్ రిలేషన్స్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌గా పనిచేస్తున్న మల్లాది శ్రీకాంత్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది.గత 31సంవత్సరాల నుంచి డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్‌లో పనిచేస్తున్న మల్లాది శ్రీకాంత్ విశాఖ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎంహెచ్‌ఆర్‌ఎం విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం రీసెర్చ్ స్కాలర్‌గా చేరి పరిశోధన పూర్తి చేసుకున్నారు. ఆ విభాగ ప్రొఫెసర్ ఆచార్య పుట్టపల్లి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిపిన పరిశోధనకుగాను ఆయన ఈ డాక్టరేట్ పొందారు. ఈ మేరకు ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జి.పి.రాజశేఖర్ చేతుల మీదుగా డాక్టరేట్ సర్టిఫికెట్ అందుకున్నారు. ఉద్యోగి జీవిత చక్ర నిర్వహణ, సంస్థ పనితీరుపై దాని ప్రభావం' ( ఎంప్లాయ్ లైఫ్ సైకిల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ఆర్గనైజేషనల్ పెర్ఫార్మెన్స్ ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఎగ్జిక్యూటివ్స్ ఆఫ్ 'డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ లిమిటెడ్' ) అనే అంశంపై తన పరిశోధనలు చేశారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీస్ అధికారులు, సిబ్బంది, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు శ్రీకాంత్‌కు అభినందనలు తెలియజేశారు.

## పిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ హెపటైటిస్ ముప్పు,

### మద్యపానం, వైరస్, కాలేయంలో కొవ్వు కారణాలతో వ్యాధి,
### లక్షణాలు కనిపించగానే అప్రమత్తం కావాలి,
### ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కాలేయం.. మన శరీరంలో చాలా కీలకమైన అవయవం. దీనిలో వచ్చే వాపునే హెపటైటిస్ అంటారు. అతిగా మద్యపానం వల్ల, కాలుష్యం కారణంగా వచ్చే వైరస్ వల్ల, కాలేయంలో కొవ్వుశాతం పెరగడం వల్ల.. ఇలా పలురకాల కారణాలతో ఇది రావచ్చు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారినీ, ఆడ మగ తేడా లేకుండా ప్రభావితం చేసే ఈ వ్యాధికి ఇప్పుడు మంచి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. లక్షణాలు గమనించగానే సరైన సమయానికి పరీక్షలు చేయించుకుని చికిత్స ప్రారంభించడమే ముఖ్యమని కామినేని ఆస్పత్రి వైద్యులు సూచించారు. జూలై 28న ప్రపంచ హెపటైటిస్ డే సందర్భంగా ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు డాక్టర్ వి.ఆర్ సుమంత్ కుమార్, డాక్టర్ తేజస్విని తుమ్మ, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, సీనియర్ కన్సల్టెంట్, డైరెక్టర్ డాక్టర్ ఏవీ కృష్ణచైతన్య విలేఖరులతో మాట్లాడారు."హెపటైటిస్ పలు రకాలుగా ఉంటుంది. ఇందులో ప్రధానంగా ఏ, బీ, సీ, డీ, ఈ అనేవి కనిపిస్తున్నాయి. ఈ తరహా వైరస్‌లు సోకడం వల్ల వైరల్ హెపటైటిస్ వస్తుంది. ప్రధానంగా నీరు, ఆహార కాలుష్యం ఇందుకు కారణాలు. ఒకరినుంచి మరొకరికి కూడా వ్యాపిస్తుంది. వసంత రుతువులో ఏ, ఈ రకాలు ఎక్కువగా వస్తాయి. బీ, సీలు రక్తమార్పిడి లాంటి ద్వారా వస్తాయి. ముఖ్యంగా ఇన్ఫెక్ట్ అయిన రక్తం ఎక్కడం, ఒక సూదిని ఇద్దరు ముగ్గురికి వాడడం, పచ్చబొట్టు వేయించుకోవడం, అరక్షిత శృంగారం వల్ల కూడా సంక్రమిస్తుంది. మిగిలిన రకాలు మద్యం బాగా తాగడం వల్ల, కొవ్వు శాతం పెరగడం వల్ల వస్తాయి. ఇవి ఒకరి నుంచి మరొకరికి సంక్రమించవు.ఇప్పుడు నీటి కలుషితం అయిన కేసులు ఎక్కువగా వస్తున్నాయి. అందుకు ప్రధాన కారణం, గతంలో పరీక్షలు చేయించు కునేవారు కారు. అంతగా అవగాహన ఉండేది కాదు. కామెర్లు అంటే పెద్ద జబ్బు వచ్చిందని, ఆయుర్వేదం మందులు, పచ్చమందు వాడేవారు. అవగాహన పెరగడంతో హెపటైటిస్ స్క్రీనింగ్ పెరిగి, కేసుల సంఖ్య ఎక్కువగా కనిపిస్తోంది. చాలామందిలో ఎలాంటి లక్షణాలు కూడా ఉండకపోవచ్చు. మొదటి దశలో అయితే అసలు లక్షణాలుండవు. పచ్చకామెర్లు, మూత్రం, కళ్లు పచ్చగా ఉండడం, వికారంగా అనిపించడం, ఏదీ తినాలనిపించకపోవడం లాంటివి అన్నిరకాల హెపటైటిస్‌లో చూస్తాం. ఎక్కువగా వైరల్ హెపటైటిస్‌లో ఆకలి తగ్గిపోవడం, వికారంగా అనిపించడం చూస్తాం. ఇప్పుడు అందుబాటులో మంచి టీకా ఉంది. ఇది మూడు సార్లు తీసుకోవాలి. చిన్నతనంలో తీసుకోకపోయినా ఇప్పుడైనా తీసుకోవచ్చు. ఇది తీసుకుంటే హెపటైటిస్ బి వచ్చే ప్రమాదం చాలా తగ్గుతుంది. సీ, డీ, ఈలకు ఇంకా టీకాలు లేవు. పరిశోధనలు జరుగుతున్నాయి. హెపటైటిస్ ఎ టీకా ఇటీవలే వచ్చింది. అది పిల్లలకు మాత్రమే ఇస్తున్నాం. ఒక్కో హెపటైటిస్‌కు ఒక్కోరకం చికిత్స ఉంటుంది. మద్యం మానేయడం, మంచి పోషకాహారం తీసుకోవడంతో ఆల్కహాలిక్ హెపటైటిస్ తగ్గుతుంది. ఫ్యాటీలివర్ వల్ల వచ్చేదానికి దశలను బట్టి చికిత్స ఉంటుంది. చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు తగ్గించి ప్రోటీన్లు తీసుకోవాలి. మంచి వ్యాయామం చాలా అవసరం. మన చేతిలో ఉన్నది మంచి వ్యాయామమే. బీఎంఐ తగిన స్థాయిలో ఉండడం మంచిది. వైరల్ హెపటైటిస్ బీ, సీలకు మంచి చికిత్సలు ఉన్నాయి. ముఖ్యంగా హెటైటిస్ సి ని పూర్తిగా నివారించవచ్చు. కాలేయం పాడవ్వకముందే గుర్తిస్తే పూర్తిగా నయం చేయొచ్చు. హెపటైటిస్ బి చికిత్స కూడా చాలా తక్కువ ఖర్చుతో ఉంది. గతంలో వేలల్లో ఉండేది, వందల్లోకి వచ్చేసింది. రోజుకో మాత్ర వేసుకుంటే చాలు. హెపటైటిస్ ఎ, ఈలు దీర్ఘకాలం పాటు ఉండవు. కామెర్లు ఉన్నప్పుడే చికిత్స తీసుకుంటే చాలు. కొన్నిరకాల హెపటైటిస్‌లకు ఒత్తిడి కూడా కారణం అవుతుంది. వారికి మధుమేహం, రక్తపోటు, కొలెస్టరాల్ స్థాయిలు పెరుగుతాయి. దానివల్ల వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆ సందర్భంలో తప్ప ఒత్తిడికి, హెపటైటిస్‌కు పెద్దగా సంబంధం ఉండకపోవచ్చు. విదేశీ ప్రయాణం చేసేవారు తప్పకుండా హెపటైటిస్ ఏ, బీ, సీ, ఈ లకు పరీక్ష చేయించుకోవాలి. నీరు, ఆహారం కాలుష్యం లేకుండా చూసుకోవాలి. బీ, సీలు రాకుండా సూదుల విషయంలో జాగ్రత్తగా చూసుకోవాలి. ఒకరు వాడిన షేవింగ్ బ్లేడ్లు, సూదులు, టాటూలు వాడకపోవడం మంచిది. అలాగే వేరే దేశాలకు వెళ్లినప్పుడు అరక్షిత శృంగారం కూడా అస్సలు వద్దు. ఈ సందర్భంగా హెపటైటిస్ ప్యాకేజిని కామినేని ఆస్పత్రి ప్రకటించింది. జూలై 28 నుంచి ఆగస్టు 2 వరకు అందుబాటులో ఉండే ఈ ప్యాకేజిలో హెపటైటిస్ బీ, సీ స్క్రీనింగ్, లివర్ ఫంక్షన్ టెస్ట్ (ఎల్ఎఫ్‌టీ), అల్ట్రాసౌండ్ స్కానింగ్, వైద్యుల కన్సల్టేషన్, డైటీషియన్ కన్సల్టేషన్ ఉంటాయి. సాధారణంగా రూ.4,400 అయ్యే ఈ పరీక్షలను కేవలం రూ. 1,499కే చేస్తున్నారు. అలాగే అపాయింట్‌మెంట్ ఆధారంగా ఉచిత ఫైబ్రోస్కాన్ కూడా చేస్తారు. వైద్యులు సూచిస్తే సీటీ స్కాన్, ఎంఆర్ఐ పరీక్షల మీద 20% రాయితీ ఉంటుంది. అపాయింట్‌మెంట్ కోసం 70362 70362 నంబరుకు ఫోన్ చేయొచ్చు......

# భారతదేశంలోని వృద్ధుల ఆరోగ్య బీమాలో కీలకమైన కొరతలు వెల్లడించిన కొత్త అధ్యయనం

## మెరుగైన కవరేజి మెరుగైన దృష్టి ఫలితాలకు దారితీస్తుందని తెలిపిన అధ్యయనం



హైదరాబాద్, 28 జూలై 2025: ది లాన్సెట్ రీజినల్ హెల్త్ – సౌత్ ఈస్ట్ ఏషియా అనే జర్నల్?లో ప్రచురితమైన ఒక కొత్త అధ్యయనం ప్రకారం, భారతదేశంలో, క్యాటర్యాక్ట్ (కంటిశుక్లం) శస్త్రచికిత్స చేయించుకుంటున్న ప్రతి 20 వృద్ధులలో, కేవలం ముగ్గురికే తగినంత ఆరోగ్య బీమా ఉందని, బీమా లేని వారికి దృష్టి చికిత్సల్లో మెరుగైన ఫలితాలు కనపడకపోవటమే కాకుండా, ఆర్థిక దౌర్బల్యానికి దారితీస్తోందని తెలిసింది. ఈ పరిశోధనలో దాదాపు 40,000 మంది రోగుల నుండి పదేళ్ళ డేటాను సేకరించడం జరిగింది. ఇటీవలి ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకం కవరేజి ఉన్నప్పటికీ, 80 ఏళ్ళు పైబడిన వారిలో పెరుగుతున్న వయస్సుతో పాటు బీమా తీసుకోవడంలోని భారీ తగ్గుదలను ఈ పరిశోధన ఎత్తి చూపుతుంది. ఈ అధ్యయనం అత్యంత సాధారణ క్యాటర్యాక్ట్ శస్త్రచికిత్స చేయించుకున్న 70 ఏళ్ళు పైబడిన 38,387 మంది రోగుల తాలూకు బహుళ కేంద్ర, పునరాలోచిత సమన్వయ విశ్లేషణ. ఈ అధ్యయనాన్ని కంటి ఆరోగ్య ప్రాప్యతకు ప్రత్యామ్నాయంగా దేశంలోని నాలుగు రాష్ట్రాలలో (ఆంధ్రప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, కర్ణాటక) నిర్వహించడం జరిగింది. 38,387 మంది రోగులలో 16.07 శాతం మందికి మాత్రమే ఏదో రకమైన బీమా కవరేజి ఉందని ఈ అధ్యయనం ద్వారా తెలిసింది. ఈ పరిమిత కవరేజి కూడా, 70–74 సంవత్సరాల వయస్సు గల వారిలో 17.5 శాతంగానూ, 85 ఏళ్ళు పైబడిన వారికి 10 శాతం కంటే తక్కువగానూ, 90 ఏళ్ళు పైబడిన వారికి 7.14 శాతంగానూ %–% ఇలా వయస్సు పెరుగుతున్న కొద్దీ తగ్గుతూ పోయింది. ఈ పరిశోధన మన వృద్ధులకు తగినంత ఆరోగ్య బీమా లేదని, వయస్సు పెరిగే కొద్ది, బీమా పొందడంలో అసామానత పెరుగుతుందని వివరిస్తుంది.

ఈ సమూహంలో ప్రైవేట్ బీమాలో 70–74 సంవత్సరాల వయస్సు ఉన్నవారిలో 13.32 శాతం నుండి 90 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారిలో 4.07 శాతం వరకూ తగ్గుదల కనిపించింది. అదేకాక, వయస్సు పెరిగేకొద్దీ ప్రైవేటు బీమాకంటే ప్రజా బీమా తీసుకోవడం పైనే మక్కువ చూపడం కనపడుతోంది. అయితే, అన్ని వయసులవారిలో ప్రజా బీమా 3.33 శాతంనుండి 4.21 శాతం మధ్యలో ఉంది. ఇది ఆర్థికంగా వెనకబడిన వారికి తగినంత ఆరోగ్య బీమా కవరేజీని అందించడంలో వ్యవస్థాగత వైఫల్యాన్ని వెల్లడించింది. ఇప్పటికే ఉన్న విధానాలను అందుబాటులో లేనివిగానూ, భరించలేనివిగానూ లేదా అప్రయోజనకరంగానూ వృద్ధులు భావిస్తున్నారు. ఇదికాకుండా, అన్ని వయసులగల స్త్రీలతో (12.43 శాతం) పోలిస్తే వృద్ధులైన పురుషులు అధిక బీమా తీసుకోవడం (19.11 శాతం) లింగ అసమానత సూచిస్తుంది. 2018లో ప్రారంభమైన ఆయుష్మాన్ భారత్ పథకం వంటి ప్రముఖ ప్రభుత్వ విధానాలు మొత్తం బీమా తీసుకోవడాన్ని గణనీయంగా పెంచాయని, 70 ఏళ్ళు పైబడిన రోగులకు 20 శాతానికి పైగా రెట్టింపు అయ్యాయని అధ్యయనం కనుగొంది. ఈ విధాన మార్పు, మునుపటితో పోలిస్తే 2018 తర్వాత చేసిన శస్త్రచికిత్సలకు బీమా తీసుకున్నట్లుగా అంచనా వేసింది. ఇది ఆరోగ్య సంరక్షణ ప్రాప్యతపై ప్రభుత్వ విధానం తాలూకు సానుకూల ప్రభావాన్ని ప్రదర్శించడంతో పాటు నిరంతర ప్రజా బీమా కవరేజికి బలమైన సాక్ష్యాలను అందిస్తుంది. ముఖ్యంగా, క్యాటర్యాక్ట్ శస్త్రచికిత్స తర్వాత మెరుగైన దృశ్య ఫలితాలతో బీమా కవరేజి నేరుగా ముడిపడి ఉంది. బీమా చేయబడిన రోగులు బీమా చేయని రోగుల కంటే, ముఖ్యంగా 80 ఏళ్ళు పైబడిన వారిలో, మంచి దృశ్య ఫలితాలను సాధించే అవకాశం 1.38రెట్లు ఎక్కువగా ఉంది. అయితే, బీమా చేయబడిన జనాభాలో అసమానతలు కొనసాగుతున్నాయి: ప్రభుత్వ బీమా ఉన్న రోగులు ప్రైవేట్ బీమా చేసిన రోగులతో పోలిస్తే శస్త్రచికిత్స కోసం ఎక్కువ కాలం (11 రోజులు) వేచి ఉండే సమస్యను ఎదుర్కొన్నారు, ప్రభుత్వ ఆమోదాలు మూడు రెట్లు ఆలస్యంగా ఉన్నాయి. ప్రైవేట్ బీమా తీసుకున్న రోగులు ప్రభుత్వ బీమా ఉన్నవారితో పోలిస్తే (53.46 శాతం) ఆధునిక ఫోల్డబుల్ ఇంట్రాకోక్యులర్ లెన్స్‌లు (ఐఒఎల్‌లు) (79.55 శాతం) పొందే అవకాశం మరీ ఎక్కువగా ఉంది కాబట్టి ఇది సంరక్షణ నాణ్యతను పెంచుతుంది.

ఆసక్తికరంగా, ఈ వెనుక ఉచితంగా, పూర్తి సబ్సిడీతో కూడిన చికిత్సను అందుకున్న దాదాపు అందరు రోగులు (189 మందిలో 184) శస్త్రచికిత్స చేయించుకునే ముందు ప్రభుత్వ బీమాకు మారాలని నిర్ణయించుకున్నారు. "భారతదేశంలోని వృద్ధుల జనాభాలో బీమా తీసుకోవడం చాలా తక్కువగా ఉందని మేము కనుగొన్నాము. 80 ఏళ్ళు పైబడిన రోగులలో కవరేజ్ భారీగా తగ్గింది. క్యాటర్యాక్ట్ శస్త్రచికిత్స తర్వాత బీమా లేకపోవడం వల్ల దృశ్యమానత తగ్గుతుందని మేము గమనించాము, ఎందుకంటే బీమా తీసుకోవడం వల్ల పొందే కంటి సంరక్షణ నాణ్యతపై ప్రభావం చూపవచ్చు. ప్రభుత్వ బీమా కార్యక్రమాల ద్వారా సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ మన ఆర్థికంగా వెనకబడిన జనాభాలో ఆరోగ్య సమానత్వాన్ని సాధించడంలో కీలకమని ఇది చూపిస్తుంది" అని ఈ అధ్యయన సంబంధిత రచయితలలో ఒకరైన డాక్టర్ రాజ నారాయణన్ పేర్కొన్నారు. "తగినంత బీమా కవరేజి సకాలంలో ఆరోగ్య సంరక్షణను పొందే అవకాశాలను మెరుగుపరుస్తుంది అనటానికి, ఉన్నతమైన ఫలితాలనిచ్చి ప్రయోజనం చూపుతుంది అనటానికి ఈ అధ్యయనం ఒక కీలక సాక్ష్యం. ఈ పరిశోధనలు క్యాటర్యాక్ట్ శస్త్రచికిత్సకు మాత్రమే కాకుండా, అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు కూడా వర్తిస్తుందని నేను నమ్ముతాను. మన జాతీయ ఆరోగ్య విధానం, ఆర్థిక అభద్రతకు గురయ్యే చాలా మందికి బీమా కల్పించాలి – ఇది వారిపై ఆరోగ్య సంరక్షణ ఖర్చుల భారాన్ని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంది" అని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థకు చెందిన కన్సల్టెంట్ నేత్ర వైద్యుడు, ఈ అధ్యయన తాలూకు ప్రధాన రచయిత డా. బ్రిజేష్ టక్కర్ పేర్కొన్నారు.

పరిశోధన పత్రాన్ని ఇక్కడ చదవండి: https://authors.elsevier.com/sd/article/S2772368225001118

**ఎల్‌విపిఇఐ గురించి:** "అవసరమున్నవారందరికీ ఉత్కృష్టమైన, సమానమైన నేత్ర సంరక్షణ వ్యవస్థను రూపొందించడానికి" 1987లో స్థాపించబడిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్‌విపిఇఐ), ఓ సమగ్రమైన కంటి ఆరోగ్య సంస్థ. ఇది అంధత్వాన్ని నివారించడంలో విశ్వ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ)కు సహకార కేంద్రంగా ఉంది. ఎల్‌విపిఇఐ తాలూకు ఐదు-స్థాయిల 'ఐ హెల్త్ పిరమిడ్' మోడల్, గ్రామాల నుండి నగరాల వరకు సమాజంలోని అన్ని ప్రాంతాలను కవర్ చేస్తూ, అందరికీ ఉన్నత నాణ్యత మరియు సమగ్రమైన నివారణ, చికిత్స, మరియు పునఃస్థాపన కంటి సంరక్షణను అందిస్తుంది. ఎల్‌విపిఇఐ ఐ కేర్ నెట్‌వర్క్ %–% తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు కర్ణాటక రాష్ట్రాల్లో 310 కంటే ఎక్కువ కేంద్రాలను కలిగి ఉంది. ఇది ఇప్పటివరకు 24 మిలియన్‌లకు (రెండు కోట్ల నలభై లక్షలకు) పైగా కేంద్ర-ఆధారిత సేవలను అందించింది, వీటిలో 50 శాతంకంటే ఎక్కువ సేవలు సంక్లిష్టతతో సంబంధం లేకుండా పూర్తిగా ఉచితంగా అందించబడ్డాయి. మరిన్ని వివరాల కోసం, దయచేసి సంస్థ వెబ్‌సైట్ %ఎ.ఎ.శ్రీజజావఱ.శీతీ‌గ్ర%ను సందర్శించండి. సంప్రదించడానికి సమాచారం: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఈమెయిల్: %aneetha.kanukolanu@lvpei.org% yîuÙ™dÕ{Ù: %www.lvpei.org

# భారత్‌లో పెగాసిస్టమ్స్ 'ఎక్స్‌పర్ట్ సర్కిల్స్' ప్రారంభం

- ప్రపంచంలోని 50 శాతం పైగా పెగా డెవలపర్లు భారతదేశంలోనే..
- పెగా ఇన్నోవేట్ ద్వారా స్వయం నియంత్రిత వ్యవస్థల భవిష్యత్తును వేగవంతం చేయడం లక్ష్యం




హైదరాబాద్, 28 జూలై 2025: భారతదేశంలో పెగా డెవలపర్లను శక్తివంతం చేయడమే లక్ష్యంగా హైదరాబాదులోని నోవాటెల్ లో నిర్వహించిన పెగా ఇన్నోవేట్ 2025లో పెగా సిస్టమ్స్ 'ఎక్స్‌పర్ట్ సర్కిల్స్'ను ప్రారంభించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పెగా డెవలపర్లలో 50 శాతానికి పైగా భారతదేశంలోనే ఉన్నారు. పెగా డెవలపర్ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా దీనిని రూపొందించారు. తక్కువ కోడ్ ప్లాట్‌ఫామ్‌లు, ఇంటెలిజెంట్ ఆటోమేషన్‌ను అవలంబిస్తున్న కంపెనీలు అధిక లక్ష్యాల వైపు వేగంగా సాగుతున్న నేపథ్యంలో గ్లోబల్ టెక్ సంస్థల మధ్య పెగా డెవలపర్లకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో 'ఎక్స్‌పర్ట్ సర్కిల్స్' డెవలపర్లకు ప్రత్యక్ష అనుభవం, కమ్యూనిటీతో ముడిపడి నేర్చుకునే అవకాశాలను అందించనుంది. పెగా డెవలపర్ల కోసం ప్రత్యేకంగా ప్రారంభించిన ఈ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా మీట్-అప్ సెషన్లు నిర్వహించనున్నాం. పెగా డెవలపర్ల అభివృద్ధికి తోడ్పడేలా రూపొందించిన ఈ సమావేశాలను మొదటిగా భారత్‌లో ప్రారంభిస్తున్నాం. వచ్చే ఏడాది ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలన్న లక్ష్యంతో ఉన్నాం. ఈ ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా పెగా డెవలపర్ కమ్యూనిటీని బలోపేతం చేయడం, గుర్తింపు పొందే అవకాశాలు అందించడం ముఖ్య ఉద్దేశం. భారతదేశంలో పెగా డెవలపర్లు సగానికి పైగా ఉండటంతో హైదరాబాద్, బెంగళూరును ఈ ప్రోగ్రామ్ ప్రారంభించడానికి మొదటగా ఎంచుకున్నాం. నెలలో ఒకసారి ప్రత్యేక ఆహ్వానంతో ఆఫీస్ అవర్స్ పద్ధతిలో సమావేశాలు జరగనున్నాయి. ఇవి పెగా ఇండియా గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లలో నిర్వహించనున్నాం. ప్రతి సమావేశంలో గరిష్ఠంగా 50 మంది పాల్గొనే అవకాశం ఉంది. ప్రతి సెషన్ ప్రత్యేకంగా రూపొందించిన అంశాలతో చర్చ జరుగుతుంది. బ్లూప్రింట్, యాప్ డిజైన్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ వంటి ముఖ్యమైన సాంకేతిక అంశాలపై చర్చలు ఉంటాయి. ఆ తర్వాత ప్రత్యక్ష డెమోలు కలవు. చివరగా పెగా టెక్నాలజీలతో రోజూ పని చేసే డెవలపర్లతో ప్రశ్నోత్తర సెషన్ ఉంటుంది. ఇది కేవలం సాంకేతిక నైపుణ్యాలకే కాకుండా పెగా బృందానికి, డెవలపర్ సముదాయానికి మధ్య అభిప్రాయ మార్పిడి చక్కగా సాగే లక్ష్యం కూడా ఇమిడి ఉంది. ఇది కొత్త సభ్యులను అక్కున చేర్చుకుంటూ కెరీర్ అభివృద్ధికి బలాన్ని ఇస్తుంది. కృత్రిమ మేధస్సుతో నడిచే ప్లాట్‌ఫారమైన పెగా ఇన్ఫినిటీ వంటి సాధనాలతో సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. ఇది పెగా టెక్నాలజీల ఆధ్వర్యంలో స్వయం నిర్మిత సంస్థలను నిర్మించాలన్న పెగా లక్ష్యానికి అనుగుణంగా రూపొందించాం. ప్రస్తుతం పెగా డెవలపర్లపై దృష్టి పెట్టినా డిజిటల్ రంగంలో నైపుణ్యం కలిగిన వ్యక్తులను పెంచడం ద్వారా పరిశ్రమను బలోపేతం చేయడం ప్రధాన ఉద్దేశం. జ్ఞానం పంచుకోవడం, కెరీర్‌కు దిశానిర్దేశం చేయడం ద్వారా పెగా ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ భారతీయ టెక్ రంగం ఎదుర్కొంటున్న అత్యవసర సవాలైన ప్లాట్‌ఫామ్ నైపుణ్యం, వాస్తవ ప్రపంచంలో అమలుకు ఉన్న అంతరాన్ని తగ్గించడంలో కీలకంగా మారుతుంది. ఈ సందర్భంగా పెగా సిస్టమ్స్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ 'భారతదేశం పెగా డెవలపర్ వ్యవస్థకు గుండెకాయ వంటిది. ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ ద్వారా మా క్లయింట్లు, పార్ట్‌నర్ సంస్థల డెవలపర్లు నేరుగా పెగా నిపుణుల నుంచి నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాం. మా ప్లాట్‌ఫామ్‌లో జరుగుతున్న నూతన ఆవిష్కరణలపై అప్‌డేట్‌గా ఉండాలి. ముఖ్యంగా నైపుణ్యానికి గుర్తింపు లభించేలా చేయాలన్నదే మా లక్ష్యం' అని అన్నారు. ఈ సందర్భంగా పెగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, ప్రొడక్ట్ స్ట్రాటజీ, మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ డాన్ శ్వార్జ్ మాట్లాడుతూ 'మేము చెప్పడంతో పాటు వినడానికి కూడా అంతే ప్రాధాన్యం ఇస్తున్నాం. ఎక్స్‌పర్ట్ సర్కిల్స్ కొత్తది చూపించడం మాత్రమే కాదు. మా డెవలపర్లతో చర్చిస్తున్నాం. ఏం పని చేస్తోంది, ఏం పని చేయడం లేదు, వారి అవసరాలు ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో కూడా ఉన్నాం' అని చెప్పారు.

**పెగాసిస్టమ్స్ గురించి :** పెగా అనేది ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫార్మేషన్ కంపెనీ. ఇది బిల్డ్ ఫర్ చేంజ్ దిశగా ఎంటర్‌ప్రైజ్ ఏఐ డెసిషనింగ్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ పరిష్కారాలను అందిస్తుంది. ప్రపంచంలోని ప్రముఖ సంస్థలు పెగా ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించి వినియోగదారులకు వ్యక్తిగత అనుభవాన్ని అందించేందుకు, సేవలను ఆటోమేట్ చేయడానికి, ఆపరేషన్లను సులభతరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. పెగా 1983లో స్థాపితమైంది. నిరంతర మార్పులకు అనుగుణంగా వ్యవస్థలను నిర్మించేందుకు స్కేలబుల్, ఫ్లెక్సిబుల్ ఆర్కిటెక్చర్‌ను అందిస్తుంది. ఇవి నేటి వినియోగదారుల అవసరాలను తీర్చడంలో రేపటి మార్పులకు తగిన విధంగా సంస్థలను సిద్ధం చేయడంలో సహాయపడతాయి.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 28) ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో అర్హులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు, పక్కా ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు, ఇచ్చిన మాట ప్రకారం కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తున్నామని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలిచి విజయం అందించాలని ఆయన కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హయాంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయకపోవడం వల్ల ఎంతో మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని వారికి ప్రభుత్వ పథకాలు వర్తించలేద ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు ల పంపిణీ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ఎవరు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభయహస్తం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి లాంటి అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసి సిసి రోడ్లు, బిటి రోడ్లు మంజూరు చేయ డం జరిగిందని తెలిపా రు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసి ంచేందు యంగ్ ఇండియన్ పాఠశాలను మంజూరు చేయించి తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ సమీపంలో 25 ఎకరాలలో రూ. రెండు వందల కోట్లతో నిర్మించడం కోసం ప్రభుత్వం టెండర్లు పిలవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా జరుగుతుందన్నారు. ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ ప్రజా పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలాజీ సింగ్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నరసింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నిట్ట నారాయణ, కేశవులు, శ్రీశైలం, ధనంజయ, రమణారెడ్డి, ఖాదర్, జగన్ ,మానయ ,విజయరాథోడ్, నాసర్, అలీం ,శ్రీను నాయక్, కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శంకర్, డిప్యూటీ తహసిల్దార్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ 8వ ఎడిషన్ ప్రారంభం

**కీసరగుట్ట మీద మొక్కలు నాటి ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఫౌండర్ మాజీ ఎంపి సంతోష్, పర్యావరణ ప్రేమికులు డాక్టర్ మార్కండేయులు**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఏడు వసంతాలు విజయవంతంగా ముందుకు వెళుతున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎనిమిదవ ఎడిషన్ ఘనంగా ప్రారంభమయింది. భారతదేశాన్ని పచ్చదనంతో నింపాలన్న లక్ష్యంతో ఒకరు మూడు మొక్కలు నాటి, మరో ముగ్గురికి ఛాలెంజ్ విసిరి మూడు మొక్కలు నాటాల్సిందిగా ఛాలెంజ్ విసరగా అది నేడు 20 కోట్లకు పైగా మొక్కలునాటిన బృహత్కర కార్యక్రమం అయిందని సామాజిక కార్యకర్త, పర్యావరణ ప్రేమికులు డాక్టర్ మార్కండేయులు తెలిపారు. సామాన్యుల నుండి సినీ ప్రముఖులు, రాజకీయనాయకులు, కవులు, కళాకారులు ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ఒక యజ్ఞంలా సాగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఎనిమిదవ ఎడిషన్ కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో మాజీ మంత్రి మల్లారెడ్డితో కలిసి మాజి ఎంపి సంతోష్‌కుమార్ ప్రారంభించారని డా.మార్కండేయులు తెలిపారు. ఏడు సంవత్సరాలుగా ఇరవై కోట్లకు పైగా మొక్కలు నాటడం జరిగిందని, అందరి ఆశీర్వాదంతో అందరి మద్దతుతో ఇది సాధ్యమయిందని సంతోష్ తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా మాజీ ఎంపి సంతోష్‌తో ప్రయాణంలో ఎన్నో కోట్ల మొక్కలు నాటగలిగామని ఈ సందర్భంగా డాక్టర్ మార్కండేయులు తెలిపారు. ఈ గ్రీన్ ఇండియాఛాలెంజ్ నలుమూలల విస్తరిస్తుందని, ఇది భావితరాలకు శుభసూచకమన్నారు. ప్రతి ఒక్కరు కార్యక్రమంలో భాగస్వాములై గ్లోబల్ వార్మింగ్‌ని అరికట్టాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి,కాలుష్యాన్ని అరికట్టాలని ఆయన సూచించారు.

# ఆఫీసర్స్ కాలనీలో స్వయంభువుగా వెలిసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి

- కాలనీ వాసులందరం కలిసి ఆలయాన్ని అభివృద్ధి చేసుకున్నాం
- దేవాలయం విషయంలో తమకు న్యాయం చేయండి
- అధికారులకు ఆఫీసర్స్ కాలనీ వాసుల వినతి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం సాహెబ్‌నగర్ ఆఫీసర్స్ కాలనీలోని సర్వేనెంబర్ 68లో దాదాపుగా 911 గజాల భూమిలో 711 గజాల స్థలాన్ని పార్క్‌కు కేటాయించి, మిగిలిన భూమిని దేవాలయానికి కేటాయించడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు. 2 వందల గజాల స్థలంలో స్వయంభుగా వెలిసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం కట్టాలని నిర్ణయించి దాత గంగం ప్రేమ్‌నాద్ తన డబ్బులతో 2018 సంవత్సరంలో దాదాపు 60 లక్షల రూపాయలతో ఆలయాన్ని కట్టుకున్నామని కాలనీ వాసులు చెప్పారు. పక్కనే ఉన్న పటేల్ కాలనీకి చెందిన కొంత మంది ఎవరికితెలియకుండా ఆఫీసర్స్ కాలనీ వాసులను సంప్రదించకుండా దేవాలయంను శ్రీ పోచమ్మ దేవాలయం అంటు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంతెలిసి 2023 వ సంవత్సరంలో ఇన్ఫర్‌మెషన్ యాక్ట్ కింద దరఖాస్తుచేసుకుంటె ఇప్పటి వరకు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని, ఎండోమెంట్ అధికారులు ఫైల్స్ పోయాయంటు తమను



ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆఫీసర్స్ కాలనీ వాసులు ఆరోపించారు. తమకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం పేరు మీదనే బోనాల చెక్కులను ఇస్తున్నారని అయినా కూడా కొంతమంది ఆలయాన్ని శ్రీ పోచమ్మ ఆలయం అంటు అధికారులను తప్పుదోవ పట్టించి ఆలయం పేరు పై నల్లరంగు వేయించారని ఈ విషయంలో అధికారులు కల్పించుకొని తమకు న్యాయంచేయాలని ఆఫీసర్స్ కాలనీ వాసులు అధికారులను కోరారు.

## నగరంలో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ఫ్రైడ్స్ రోడియో నైట్స్




అమీర్ పేట,మేజర్ న్యూస్: రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ ప్రారం భంతో హైదరాబాద్ లో రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ బాగా వెలిగి పోయింది - ఇది అమెరికానా మరియు వైల్డ్ వెస్ట్ స్ఫూర్తితో హై-ఎనర్జీ వేడుక. సాయంత్రం మ్యూజిక్, గేమ్స్, కాక్టెయిల్స్ మరియు డెనిమ్-ప్రేరేపిత కళను ఒక అద్భుతమైన నేపథ్యంలో చూసారు,ఇది బ్రాండ్ యొక్క శక్తివంతమైన గుర్తింపును పూర్తిగా క్యాప్చర్ చేసింది.ఈ కార్యక్రమం యువత,పట్టణ వినియోగదారుల్లో ఆసక్తిని రేకెత్తించడంతో పాటు అమెరికన్ స్ఫూర్తిని పెంపొందించేలా రూపొందించారు.ఇంటరాక్టివ్ ఆకర్షణలను కలిగి ఉన్న పాశ్చాత్య-నేపథ్య విశ్వంలోకి అతిథులు అడుగు పెట్టారు.లాసో ఛాలెంజ్ లు మరియు హ్యామర్ స్లామ్ గేమ్స్ నుండి ఏఆర్-పవర్డ్ ఫోటో మూమెంట్స్ వరకు,మరియు హాజరైన వారు పర్సనలైజ్డ్ మరియు హ్యాండ్-పెయింటెడ్ చిత్రాలను తీసుకోవడానికి ఒక డిఐవై జోన్.వైబ్ ప్రత్యేకంగా క్యూరేటెడ్ అమెరికన్ బైట్స్, ప్రత్యేకమైన కాక్టెయిల్ సర్వ్ లు మరియు రాత్రంతా ఎనర్జీ సజీవంగా ఉంచే బీట్ లు ఉన్నాయి.“రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ అనేది అమెరికానా,స్వేచ్ఛ మరియు కల్చర్ అన్వేషణ యొక్క స్ఫూర్తిని తట్టుకోవడం - మ్యూజిక్ మరియు లిక్కర్ తాజాగా మరియు రిఫ్రెష్ గా అనిపించే విధంగా కలపడం.”అని డియాజియో ఇండియా మార్కెటింగ్ అండ్ పోర్ట్ఫోలియో హెడ్, వైస్ ప్రెసిడెంట్ వరుణ్ కూరిచ్ అన్నారు.రాయల్ ఛాలెంజ్ అమెరికన్ ప్రైడ్ రోడియో నైట్స్ హైదరాబాద్ లో అరంగేట్రం చేసిన తరువాత, భారతదేశంలోని ఇతర నగరాలకు వ్యాపిస్తుంది,కొత్త తరం వినియోగదారులను స్వేచ్ఛ,సాహసం మరియు అమెరికన్ ప్రేరేపిత విస్కీ కల్చర్ యొక్క రుచిని అనుభవించడానికి ఆహ్వానిస్తుందన్నారు.

## కలాకారుల కలయికకు వేదికగా కలంగన్ ఆర్ట్ ఫెస్టివల్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :హైదరాబాద్‌లోని సైబరాబాద్ ప్రాంతంలోని ఇనోర్బిట్ మాల్ వేదికగా రెండు రోజుల పాటు నిర్వహించిన కలంగన్ ఆర్ట్ ఫెస్టివల్ కళా ప్రియులకు అద్భుతమైన అనుభూతిని అందించింది. కమ్యూనిటీ ఆధారితంగా వివిధ రంగాల కళాకారులతో కలిసి నిర్వహించిన ఈ వేడుక సృజనాత్మకతకు పండుగలా మారింది. 40 మందికి పైగా యువ కళాకారులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని గీతా భాస్కర్, సందీప్ సరోజ్, కమ్యూనిటీ ప్రతినిధులు శ్వేతా, షార్మిస్టా తదితరులు ప్రారంభించారు. ఇటీవలి కాలంలో కమ్యూనిటీ స్థాయిలో జరిగిన అత్యుత్తమ ఆర్ట్ ఫెస్టివల్ ఇదేనని వారు అభిప్రాయపడ్డారు. ఈ ఫెస్టివల్‌లో డిఐవై జోన్లు, ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ షోకేస్‌లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్రోచెటింగ్, మైక్రో ఆర్ట్, రెసిన్ ఆర్ట్, హస్త కళల దుస్తులు, చేతితో తయారు చేసిన రాఖీలు, పెయింటింగ్స్ వంటి అనేక కళాఖండాలు ప్రదర్శనకు పెట్టారు. దీంతో మాల్ పరిసరాలు సందర్శకులతో కళకళలాడాయి. పవన్‌పుర్‌పురా ఆర్ట్ గ్యాలరీ, ఇషా సనా స్టూడియో, విస్టా వెల్వెట్, హరిని ఆర్ట్ మూమెంట్స్, స్నగ్లే పఫ్ వంటి బ్రాండ్లు తమ ప్రత్యేక కళా ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి రోజు రాత్రి 11 గంటల వరకు జరిగిన ఈ వేడుకలో కళా ప్రేమికులు, ఔత్సాహికులు, దుకాణదారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. కలంగన్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుక సమాజ సృజనాత్మకతకు ఊతమిచ్చే వేదికగా నిలిచిందని, స్థానిక కళాకారులకు ప్రోత్సాహకంగా ఉండే విధంగా రూపుదిద్దుకున్నదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నట్టు వెల్లడించారు.

## పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మల్కాజిగిరి ఎంపీ ఈటల



కూకట్ పల్లి, మేజర్ న్యూస్:కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డా.కిరణ్ ఏర్పాటు చేసిన బాలానగర్ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి బీజేపీ ఎంపి ఈటెల రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభించి లోపలికి వెళ్ళి కూర్చున్నారు. అనంతరం డా.కిరణ్ ఇంటికి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళారు. డా.కిరణ్ కుటుంబ సభ్యులతో ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి చేసిన ఏర్పాట్లు, హంగామాను చూసిన ఎంపి ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక డాక్టర్ ప్రొఫెషన్ లో ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చాడు అని అడిగాడు. అక్కడ ఉన్న నాయకులు సమాధానం చెబుతూ 20 సంవత్సరాల క్రితమే బీజేపీ పార్టీ నుండి కౌన్సిలర్ గా తండ్రి నర్సింగ్ రావు గెలిచి సేవలందించడం జరిగిందని చెప్పారు. ఓహో తండ్రి వారసత్వాన్ని నిలబెడుతున్నాడన్న మాట అని ఎంపి ఈటెల అంటూ సంతోషించాడు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతా రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బిజెపి కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఫతేనగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ కంచి మహేందర్, బాలానగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ యాసా నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు గిడిమెట్ల రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

## నమిశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కంపెనీపై ప్రజావాణిలో ఫిర్యాదు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మైనింగ్ కి పాల్పడుతున్న నమిశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కంపెనీపై సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ నమిశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కంపెనీ ఆటోనగర్లో చేపట్టిన డెవలప్మెంట్ స్థలంలో రాత్రికి రాత్రే అనుమతులు లేకుండా మట్టిని తవ్వి, తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని అన్నారు. ఇదే విషయమై ఇటీవల మైనింగ్ అధికారులకు కూడా కంప్లైంట్ చేయడం జరిగిందని తెలిపారు. కంప్లైంట్ చేసిన రోజు పోలీసులు, ఇతర అధికారులు వర్కు అక్కడ ఉన్న ఒకే టిప్పర్ లారీపై చర్యలు తీసుకుని సీజ్ చేశారని, మిగతా వాటిని వదిలేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై చర్యలు తీసుకొని అనుమతులు లేకుండా మైనింగ్ పాల్పడుతున్న కంపెనీ సీరియస్ యాక్షన్ తీసుకోవాలని కోరారు.

# గణేష్ టెంపుల్ వద్ద పాము కలకలం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనిత్యం రద్దీగా ఉండే వనస్థలిపురంలోని శ్రీ గణేశ్ టెంపుల్ వద్ద సోమవారం నాగుపాము కలకలం సృష్టించింది. దేవాలయానికి వచ్చే భక్తులు, వాహనదారుల రాకపోకలతో సందడి ఉండే గణేష్‌టెంపుల్ ముందు ఉన్న పూజా దుకాణాల వద్దకు సోమవారం మధ్యాహ్నం నాగుపాము వచ్చింది. స్థానికులు దానిని గమనించడంతో అలికిడికి అది కాస్త దుకాణాల కిందకు దూరింది. దీంతో స్థానికులు ఆంధోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వనస్థలిపురం కాలనీ వాసులు సాయికిరణ్‌గౌడ్, కొలిశెట్టి సంజయ్‌కుమార్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ్మారాజులు సంఘటనా స్థలానికి చేరుకొని స్నేక్ సొసైటీ వారికి సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలికి చేరుకున్న స్నేక్ సొసైటీ సభ్యుడు పామును పట్టుకొని దీనిని జూ పార్కు అధికారులకు అప్పగించడానికి తీసుకువెళ్లారు.. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలోకి పాము రావడంతో స్థానికుల్లో కలకలం చేకూరింది. దేవాయం ముందు ఉన్న పార్కులో నుంచే ఈ పాము ఇక్కడికి రావచ్చని స్థానికులు తెలిపారు. సకాలంలో వచ్చి స్నేక్ సొసైటీ వారికి సమాచారం ఇచ్చిన స్థానిక నాయకులు, స్నేక్ సొసైటీ వారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# బంధానికి 'స్మార్ట్' సంకెళ్లు...!

- స్మార్ట్ ఫోన్‌లతో భార్యభర్తల మధ్య ఆపోహలు, అపార్థాలు
- విడాకుల వరకూ వెళుతున్న జంటలు
- సామాజిక మాధ్యమాలకు బానిసలుగా యువతీయువకులు
- శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతున్నాయంటున్న వైద్యులు

సిటీబ్యూరో, జూలై 28: "ఏరా పొద్దస్తమానం.. ఫోన్ తప్ప మరో లోకం లేదా...' – కొడుకుకు తండ్రి మందలింపు.

మీకు ఎప్పుడు ఆ ఫోన్ ఉంటే చాలా... పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడొచ్చుకదా...' ఓ ... భార్య ఆసహనం.

'కొంచెం ఆ ఫోన్ పక్కనపెట్టి అన్నం పెడతావా.... – ఓ భర్త విసుగు...

ఇదీ ప్రస్తుతం చాలామంది ఇళ్లలో పరిస్థితి. స్మార్ట్ ఫోన్ పట్టుకుని గంటల తరబడి సోషల్ మీడియాలో గడుపుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో ఈ జాబితాలో యువతీయువకులు మాత్రమే ఉండేవారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, పెద్దలు కూడా ఆదేబాటలో నడుస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య మనస్పర్థలు పెరుగుతున్నాయని మానసిక వైద్యులు చెబుతున్నారు. ఇరువురిలో ఎవరైనా.. ఉద్యోగపరమైన ఫోన్ కాల్ మాట్లాడినా భాగస్వామి అనుమానం పెంచుకునే పరిస్థితి వచ్చిందంటున్నారు. స్మార్ట్ ఫోన్ కారణంగా సంఘ జీవనానికే మనిషి దూరమవుతున్నాడని విశ్లేషిస్తున్నారు.. ఇక విద్యార్థులు గంటల తరబడి స్మార్ట్ ఫోన్ వినియోగంతో చదువుకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తంచేస్తున్నాడు.

**స్మార్ట్ ఫోన్ దూరం పెట్టాలి**

కార్యాలయంలో పూర్తిచేయాల్సిన పనిని ఇంటి వరకు తీసుకువస్తుండడంతో భార్యభర్తలు గంటల తరబడి ఫోన్లోనే గడపాల్సి వస్తున్నది. దాంతో పాటు ఏమాత్రం ఖాళీ దొరికినా ఇరువురూ, కూర్చుని మాట్లాడుకోవడం కంటే సోషల్ మీడియాలో గడపడం చేస్తున్నారు. దీంతో లేని పోని అపోహలు తలెత్తుతున్నాయి. అలాగే ఇంట్లో మహిళలు ఫోన్ చూడడం మాట్లాడడంలో పడి సమయానికి పిల్లలను స్కూలుకు పంపకపోవడం, క్యారేజీ సిద్ధం చేయకపోవడం వంటి వాటి కారణంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటువంటి కారణాలతో విడాకుల వరకూ వెళుతున్న వారు కూడా వుంటున్నట్టు చెబుతున్నారు.

**ఆత్మీయులు, స్నేహితులు కరువు**

ప్రస్తుతం యువతను మీ ప్రాణ స్నేహితులు ఎవరు అని అడిగితే... టక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే ప్రస్తుతం అధికశాతం స్నేహాలు వాట్సాప్, ఫేస్బుక్లకే పరిమితం అవుతున్నాయి. గతంలో ఖాళీ సమయం దొరికితే స్నేహితులతో గడిపేవాళ్లు. ఇప్పుడు ఇంటికే పరిమితమవుతూ నాలుగు గోడల మధ్య సెల్ ఫోన్లో ఆటలాడుకుంటూ, సోషల్ మీడియాలో స్నేహితులను వెతుక్కునే పనిలో నిమగ్నమయ్యారు, దీనివల్ల ఒత్తిడి, మానసిక వేదనకు గురైనప్పుడు చెప్పుకునేందుకు ఎవరూ ఉండడం లేదు. ఫలితమే ఆత్మహత్యలు, జీవితంలో కనీసం, ఇద్దరైనా ప్రాణ స్నేహితులను సంపాదించుకోవాలి. వారు పక్కన లేకపోయినా, ప్రతి రోజు ఫోన్ లోనైనా మాట్లాడాలి. ఫోన్లో కంటే కలిసి మాట్లాడే స్నేహాల్లోనే గాఢత ఎక్కువ ఉంటుంది.

**మెడపై నాలుగు, ఐదు రెట్లు భారం......**

మనిషి తల బరువు సాధారణంగా 4.5 నుంచి 5 కిలోలు ఉంటుంది. అయితే, ఎక్కువ సేపు తలవంచుకుని స్మార్ట్ ఫోన్లో గడుపుతుండడంతో మెడపై నాలుగు నుంచి ఐదు రెట్లు భారం పడుతోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల అనేక రుగ్మతల భారినపడే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆమెరికా నేషనల్ సెంటర్ ఫర్ బయో టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ చేసిన సర్వే ఇదే విషయాన్ని వెల్లడించింది: 8–18 ఏళ్లలోపు వారు రోజుకు ఏడు గంటల కంటే ఎక్కువగా ఆన్లైన్లో గడుపుతున్నట్టు సర్వేలు చెబుతున్నాయి. యువతలో 24 శాతం మంది అత్యధిక సమయంలో ఆన్లైన్లో గడుపుతున్నట్టు ఇటీవలే అమెరికాకు చెందిన ప్యూ రీసెర్చి సెంటర్ నివేదికలో వెల్లడించింది.

**ఆరోగ్య సమస్యలతో సతమతం**

స్మార్ట్ ఫోన్ అతి వినియోగంతో వృత్తిగత, వ్యక్తిగత సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలు

వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఒత్తిడి, మానసిక ఆందోళన, ఊబకాయం, వెన్నుముఖ సమస్యలు వంటివీ వేధిస్తాయి, పరోక్షంగా హార్మోన్లపై ప్రభావం పడుతోంది. స్మార్ట్ ఫోన్ అధికంగా వాడేవారిలో ఏదైనా సమస్య వస్తే అతిగా స్పందించడం గమనించవచ్చు. ఆందోళన చెందడం, ఎదుటి వారిపై అరవడం వంటి సమస్యలు వారిలో కనిపిస్తాయి. ఇటువంటి సమస్యలకు చెక్ చెప్పాలంటే వీలైనంత వరకు స్మార్ట్ ఫోన్ను దూరంగా పెట్టాలి. సోషల్ మీడియాలో గడిపే "సమయాన్ని తగ్గించాలి. ఎవరైనా ఇంటికి వస్తే వారితో మాట్లాడేందుకు ఇంట్లో ప్రతి ఒక్కరూ సమయం కేటాయించాలి. బంధువులు వున్న ఆ కాసేపు ఫోన్లను దూరంగా పెట్టాలి. ఎదుటివారు చెబుతున్నది వినేందుకు ఆసక్తి చూపించాలి. దీంతోపాటు వారి ఇంట్లో ఉండే వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవాలి.

**వ్యసనంగా మారుతున్న పరిస్థితి**

స్మార్ట్ ఫోన్ వినియోగం వ్యసనంగా మారుతోంది. చిన్నప్పటి నుంచే పిల్లలకు ఫోన్ అలవాటు చేస్తున్నారు. యువత అయితే అర్ధరాత్రి దాటిన తరువాత కూడా ఫోన్ వినియోగిస్తూ మానసికంగా కుంగుబాటుకు గురవుతున్నారు. భార్యభర్తల మధ్య అపోహలకు స్మార్ట్ఫోన్ కారణమవుతోంది. స్మార్ట్ ఫోన్ వినియోగం తరువాత అనుమానం ఎక్కువ మందిలో పెరిగిపోతోంది. స్మార్ట్ ఫోన్ను వీలైనంత తక్కువ వినియోగించడం వల్ల చాలా సమస్యలకు చెక్ చెప్పవచ్చు. ఇంటికి వచ్చిన తరువాత ఫోన్ అవసరమైతే తప్ప తీయకూడదు. వీడియోలు చేస్తూ కొందరు బానిసలుగా మారుతున్నారు. తల్లిదండ్రులు అటువంటి వారిని గుర్తించి వీలైనంత "వేగంగా బయటకు వచ్చేలా చేయాలి.

– సీహెచ్. వివిఎన్ రెడ్డి

# మహిళ అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఇంట్లో నుండి బయటకు వెళ్లిన ఓ మహిళ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ప్రకారం.. లక్ష్మారెడ్డి పాలెం కు పొందిన ఇరుగు మౌనిక కు ఇరుగు రాజుతో వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో రెండు ఏళ్ల నుంచి మౌనిక లక్ష్మారెడ్డి పాలెం లోని తల్లి మేనమ్మ వద్ద ఉంటుంది. ఆదివారం సాయంత్రం బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన మౌనిక తిరిగి తిరిగి రాకపోవడంతో తల్లి మీనమ్మ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మే రకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# కెరీర్ గైడెన్స్ పై అవగాహన





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సోమవారం కెరియర్ గైడెన్స్ సెల్, టీఎస్ బిసి సంయుక్తంగా విద్యార్థులకు కెరియర్ గైడెన్స్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే కోటి పరీక్షలు, ఎంపికల ప్రాధాన్యతల గురించి వివరించినట్లు కెరీర్ గైడెన్స్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఇందిరా, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

**మేడిపల్లి మేజర్ న్యూస్ జూలై 28:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్ అన్నారు. ఈ మేరకు సోమవారం అయన కార్యాలయంలో శ్రీ సాయి నగర్ ఈస్ట్ కాలనీ నూతన కమిటీ ఏర్పడిన సందర్భంగా సుభాష్ నాయక్ నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకతీతంగా కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరిని కలుపుకొని ఐక్యంగా కృషి చేయాలని సూచించారు. సాయి నగర్ కాలనీ ఈస్ట్ నూతన అధ్యక్షుడు కృష్ణ కాంత్,ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గౌడ్, కోశాధికారి యాకోబ్ రెడ్డి,సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస్, సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలు కోటేశ్వరరావు,మధు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఆదివారం రంగా రెడ్డి జిల్లా కోర్ట్ లో నిర్వహించిన న్యాయ వాదుల సహకార సంఘం బోర్డు డైరెక్టర్ ల ఎంపిక కోసం జరిగిన ఎన్నికల్లో నాంపల్లి క్రిమినల్ కోర్ట్ బార్ అసోసియేషన్ నుంచి కరికే మల్లేష్ విజయం సాధించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు అయన ను అభినందించారు. బి. సి. సంఘం న్యాయవాదులు అయనను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సీనియర్ న్యాయవాది చింతల కృష్ణ కరికే మల్లేష్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు సోమాజిగూడ /మేజర్ న్యూస్ :

## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(జులై28):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్ జిల్లా శామీర్ పేట పోలీస్ స్టేషన్ లో సీఐ శ్రీనాథ్‌కు యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మేడ్చల్ నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షుడు తంటం రాము, ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్,శామీర్ పేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి శ్రీకర్ రెడ్డి, యువజన నాయకులు ఉన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ విజయ రంగ రాజుకు ఉత్కృష్ట సేవ పథకం - 2025 అవార్డు

చార్మినార్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ సిటీ సివిల్ పోలీస్ విభాగం లో 23 సంవత్సరాల నుండి ప్రజలకు సేవలందిస్తున్న పాతబస్తీకి చెందిన జంగమ్మెట్ నివాసి, చంద్రయణ గుట్ట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న విజయ రంగ రాజుకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ లిఉత్కృష్ట సేవ పథకం – 2025లి సంవత్సరానికి ప్రకటించింది. ఉత్తమ సేవా కనబరిచిన హెడ్ కానిస్టేబుల్ కు ఈ ఉత్కృష్ట సేవ పథకాన్ని వచ్చే నెల ఆగస్ట్ 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధానం ప్రధానం చేయనున్నట్లు తెలంగాణ హెూం మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

## ముదిరాజ్ సింహగర్జనను జయప్రదం చేయాలి

**కొడంగల్, జూలై 28 (మేజర్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏ గ్రూపులోకి మార్చాలని కోరుతూ ఆగస్టు 3న కొడంగల్ పట్టణం లోని రెడ్డి బసిరెడ్డి గార్డెన్లో నిర్వహించే ముదిరాజ్ సింహగర్జనను జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యదర్శి కూర వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.

# వీరనారికి సన్మానం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారత సైన్యంలో వైద్య అధికారిగా సేవలందిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాకు చెందిన మేజర్ కవిత వసుపల్లి, వీఎస్ఎం, ని తన నివాసంలో హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు.ఇటీవల కల్నల్ రణవీర్ సింగ్ జమ్వాల్, ఎస్ఎం, వీఎస్ఎం, డైరెక్టర్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటైనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్ నేతృత్వంలో నిర్వహించిన 28 రోజులలో 1040 కిలోమీటర్ల బ్రహ్మపుత్ర నది రివర్ రాఫ్టింగ్ ఎక్స్‌పెడిషన్‌లో మేజర్ కవిత వసుపల్లి వీఎస్ఎం ఏకైక మహిళగా పాల్గొని ప్రపంచ రికార్డు సృష్టించడం జరిగింది.